DD9 వార్త

తెలుగు దినపత్రిక

బుధవారం, జనవరి 7, 2026


# భద్రాచలంలో మద్యం మత్తులో యువకుడి వీరంగం




- బజాజ్ ఎలక్ట్రానిక్స్ షోరూంపై దాడి
- సెక్యూరిటీ గార్డు, ఉద్యోగిపై విచక్షణారహితంగా దాడి
- షోరూం ఫర్నిచర్ ధ్వంసం
- పోలీసులకు సైతం చుక్కలు చూపించిన వైనం
- యువకుడు గంజాయి మత్తులో ఉన్నాడా? స్థానికుల అనుమానం

13 లో



# ప్రాణాలు తీస్తున్న చైనా మాంజా..!

## ఏటా పెరుగుతున్న ప్రమాదాల సంఖ్య

2 లో



- అవి కనిపించవు.. కానీ ఊపిరి తీస్తున్నాయ్!
- జిల్లాలో తరచూ ప్రమాదాలు..
- చైనా మాంజాపై నిషేధ మున్నా అమలు ఎక్కడ
- దుకాణాల్లో విచ్చలవిడిగా అమ్మకాలు
- పట్టించుకోని సంబంధిత అధికారులు

తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి పండుగకు క్రేజ్ వేరు. ఇంటిల్లిపాది ఎంతో సంతోషంగా గడుపుతుంటారు. అయితే సంక్రాంతి పండగ అనగానే మనకు ముందుగా గుర్తుకు వచ్చేది గాలిపటాలు. ఈ సంక్రాంతి సెలవుల్లో ఎక్కువగా చిన్నారులు, విద్యార్థులు, యువత పతంగులు ఎగురవేస్తూ ఊరూరా సందడి చేస్తుంటారు. కొన్ని ప్రాంతాల్లో వీటికి సంబంధించిన పోటీలు సైతం హోరాహోరీగా నిర్వహిస్తుంటారు. పిల్లలతో పాటు ఈ సంబరాల్లో పెద్దలు సైతం ఉత్సాహంగా పాల్గొంటారు. పండగకు ముందునుంచే కేరింతలు కొడుతూ గాలిపటాలు ఎగరవేస్తుంటారు. సంప్రదాయ దారాన్ని మాత్రమే గాలిపటాలు ఎగురవేసేందుకు వినియోగించాలి. కానీ, దారం బలంగా ఉండాలని కొందరు నిషేధిత చైనా మాంజాల (దారాలు)ను వినియోగిస్తున్నారు. అయితే ఆనందం మాటున విషాదం పొంచి ఉంటుంది. పిల్లలు ఈ విషయాన్ని గుర్తించలేరు. అందుకే పెద్దలు చాలా జాగ్రత్తగా ఉండాలి. హైదరాబాద్, డీడీ9 వార్త

# భక్తులతో కిక్కిరిసిన మేడారం



- మహాజాతరకు ముందే భారీ సంఖ్యలో భక్తుల రాక
- అమ్మవార్లకు మొక్కులు, ప్రత్యేక పూజలు
- జాతర సమీపిస్తున్నా పూర్తి కాని పనులు
- జనవరి 15 డెడ్‌లైన్‌లోపు ఏర్పాట్లు పూర్తయ్యేనా?

8 లో

ప్రపంచ ప్రసిద్ధ మేడారం మహాజాతర సమీపిస్తున్న నేపథ్యంలో "జాతరకు వేళాయె" అంటూ భక్తులు మూకుమ్మడిగా మేడారం వైపు తరలివస్తున్నారు. మహాజాతరకు ఇంకా దాదాపు 20 రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. తెలంగాణ రాష్ట్రం నుంచే కాకుండా పొరుగురాష్ట్రాలు, దేశం నలుమూలల నుంచి, విదేశాల నుంచికూడా భక్తులు వాహనాల ద్వారా మేడారానికి చేరుకుంటున్నారు. దారులన్నీ మేడారం వైపే అన్నట్టుగా భక్తుల రాకతో పరిసర ప్రాంతాలు కిటకిటలాడుతున్నాయి.

- ఏటూరునాగారం క్రైం, (డిడి9 వార్త)

# గిరిజన ప్రతిభకు ఐటీడీఏ–ఐటీసీ అండ

- గిరిజన విద్యార్థుల ఉన్నత చదువులకు 'ల్యాప్‌టాప్' భరోసా
- ఐటీడీఏ పీవో రాహుల్, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా పంపిణీ
- 25 మంది ప్రతిభావంతులకు రూ. 25 లక్షల విలువైన ల్యాప్‌టాప్‌ల అందజేత
- గిరిజనుల విద్యకోసం పిఓ రాహుల్ కృషి అభినందనీయం-ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు
- విద్యుత్ తోనే ఉజ్వల భవిష్యత్తు-ఐటీడీఏ పీఓ బి రాహుల్




11 లో

# చైనీస్ మాంజాపై ఉక్కుపాదం

- విక్రయించినా, నిల్వ ఉంచినా జైలుకే
- భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ హెచ్చరిక
- జిల్లా వ్యాప్తంగా పోలీసుల ప్రత్యేక నిఘా.. రవాణా సంస్థలపై కూడా కఠిన చర్యలు

7 లో



# ప్రాణాలు తీస్తున్న చైనా మాంజా..!

## ఏటా పెరుగుతున్న ప్రమాదాల సంఖ్య

**తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి పండుగకు క్రేజ్ వేరు. ఇంటిల్లిపాది ఎంతో సంతోషంగా గడుపుతుంటారు. అయితే సంక్రాంతి పండగ అనగానే మనకు ముందుగా గుర్తుకు వచ్చేది గాలిపటాలు. ఈ సంక్రాంతి సెలవుల్లో ఎక్కువగా చిన్నారులు, విద్యార్థులు, యువత పతంగులు ఎగురవేస్తూ ఊరూరా సందడి చేస్తుంటారు. కొన్ని ప్రాంతాల్లో వీటికి సంబంధించిన పోటీలు సైతం హోరాహోరీగా నిర్వహిస్తుంటారు. పిల్లలతో పాటు ఈ సంబరాల్లో పెద్దలు సైతం ఉత్సాహంగా పాల్గొంటారు. పండగకు ముందునుంచే కేరింతలు కొడుతూ గాలిపటాలు ఎగరవేస్తుంటారు. సంప్రదాయ దారాన్ని మాత్రమే గాలిపటాలు ఎగురవేసేందుకు వినియోగించాలి. కానీ, దారం బలంగా ఉండాలని కొందరు నిషేధిత చైనా మాంజాల (దారాలు )ను వినియోగిస్తున్నారు. అయితే ఆనందం మాటున విషాదం పొంచి ఉంటుంది. పిల్లలు ఈ విషయాన్ని గుర్తించలేరు. అందుకే పెద్దలు చాలా జాగ్రత్తగా ఉండాలి.**

- అవి కనిపించవు.. కానీ ఊపిరి తీస్తున్నాయ్!
- జిల్లాలో తరచూ ప్రమాదాలు..
- చైనా మాంజాపై నిషేధమున్నా అమలు ఎక్కడ
- దుకాణాల్లో విచ్చలవిడిగా అమ్మకాలు
- పట్టించుకోని సంబంధిత అధికారులు

### నిషేధం ఉన్నప్పటికీ...

**చైనా మాంజా పంజా విసురుతోంది. నిషేధం ఉన్నప్పటికీ ఆయా పట్టణాలు, నగరాల్లో మాంజా విక్రయాలు సాగిస్తున్నారు. చాలా మంది ఈ మాంజాపై అవగాహన లేక వీటితో అపార్టుమెంట్లు, మేడలపై పతంగులు ఎగురవేస్తున్నారు. కొన్నిసార్లు అవి చెట్లకు చిక్కుకొని తెగిపోతున్నాయి. మాంజా చెట్టు మీద నుంచివేలాడుతుంటుంది. ఆ మార్గంలో వెళ్లే ద్విచక్రవాహనచోదకుల మెడకు అది చుట్టుకొని ప్రాణాలు కోల్పోయే ప్రమాదం కూడా ఉంది.**

**హైదరాబాద్, డీడీ9 వార్త** ః సంకాంత్రి పండుగ అనగానే మనకు గుర్తుకు వచ్చేది ముత్యాల ముగ్గులు,హరిదాసులు, చకినాలు. వీటికి తోడు అతి ముఖ్యంగా చెప్పుకోదగింది పతంగులు. పండుగ వచ్చిందంటే ఇంటిపైకి ఎక్కి పతంగులు ఎగరవేయడం చేస్తుంటారు. మన గాలిపటంతో ఇతరులు ఎగురవేసే గాలిపటాన్ని తెగ్గోస్తే అదో సరదా. అయితే ఆ సరదా తీరాలంటే దానికి మాంజా కావాలి. సాధారణంగా మాంజా తయారీలో సీసం పౌడర్ ను వినియోగిస్తుంటారు. దీనివల్ల మనుషులకే కాక పశుపక్ష్యాదులకు కూడా ఎంతో ప్రమాదం. మాంజా ప్రమాదమని తెలిసినా చాలామంది మాంజా వాడుతుంటారు. సాధారణ మాంజాతో పాటు ప్రమాదకరమైన చైనా మాంజాను కూడా వాడుతుంటారు. ఈ మాంజా మూలంగా పావురాలు వంటి పక్షులు మృత్యువాత పడటంతో పాటు రోడ్డుపై వెళ్లే వారికి కూడా ప్రమాదం పొంచి ఉంది. దీంతో చైనా మాంజాను నిషేదించారు. కానీ చాలామంది అవన్ని ఏం పట్టించుకోకుండా మాంజాను వినియోగిస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నారు.

### పక్షులకూ ప్రమాదమే :

పతంగులు ఎగురవేసేందుకు చైనా మాంజాతో పక్షులకు చాలా ప్రమాదం పొంచి ఉంది. ఈ దారం తగిలితే పక్షుల రెక్కలు తెగిపోయే ప్రమాదముంది. పక్షి ఒంటిపై మాంజా దారం కోసుకుపోయి అవి చనిపోయే అవకాశాలున్నాయి. గాలిపటాలు విద్యుత్తు తీగలకు, చెట్లకు తగులుతున్న సమయంలో వాటిపై వాలే పక్షులకు చుట్టుకొని ప్రమాదాల బారినపడే అవకాశం కూడా ఉంది.

### విక్రయాలకు అడ్డుకట్ట వేయాలి :

నిషేధిత చైనా మాంజా సంక్రాంతి సమయంలో విక్రయించే దుకాణాలపై ఆయా శాఖల అధికారులు దాడులు చేపట్టారు. అవసరమైతే దుకాణాల నిర్వాహకులకు నోటీసులు జారీ చేసి చైనా మాంజాను మార్కెట్లో విక్రయించకుండా ఉత్తర్వులు జారీ చేశారు. పట్టణాలు, నగరాలు, గ్రామాలు ఇలా అన్ని ప్రాంతాల్లోనూ విస్తృత తనిఖీలు చేపట్టి విక్రయాలు జరగకుండా చూసేందుకు రంగం సిద్ధ మైంది..

### చైనా మాంజాలు వద్దు:

గాలిపటాలను చాలా ఎత్తులోకి ఎగరవేయాలనే ఉద్దేశంతో చాలా మంది చైనా మాంజాలను ఉపయోగిస్తారు. ఈ మాంజా అంత మంచిది కాదు. ఈ మాంజాలు వాహనాలపై వెళ్తున్నవారి మెడకు చుట్టుకొని ప్రాణాలు కోల్పోయినవారు ఎంతో మంది ఉన్నారు. చాలా పక్షులు కూడా వీటివల్ల చనిపోతున్నాయి. కాబట్టి ఇలాంటి ప్రమాదకర మాంజా బదులు సంప్రదాయ దారం వాడడం మంచిది.

### డిమాండ్ ఉందని అమ్ముతున్నారా?

చైనా మాంజాకు డిమాండ్ ఉంద ని వ్యాపారులు అమ్ముతున్నార ని కొంద రు వాదిస్తున్నారు. అయితే వాటిని అమ్మ కాలు లేకుండా చూస్తే వాటిని వినియోగించేవారు ఉండ రు. వినోదం కోసం మాంజా కొంటున్నారు. కానీ అదే మాంజా ఇతరుల ప్రాణాలను తీస్తోంది. కేవలం సరదా కోసం ఇంతటి ప్రమాదం మాంజా ఎందుక ని ప లువురు ప్ర శ్నిస్తున్నారు. వాటిని అమ్మ కాలు లేకుండా చ ర్య లు తీసుకోవాల ని ప లువురు కోరుతున్నారు. ఈ ఘటన నేపథ్యంలో చైనా మాంజా క్రయవిక్రయాల(Sales)పై కఠిన చట్టాలు అమలు చేయాలని తల్లిదండ్రులు, స్థానికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. నగర పరిధిలో చైనీస్ మాంజా వినియోగంపై జీరో టాలరెన్స్ విధానం అమలు చేయాలని, మాంజాతో గాలిపటాలు ఎగరేసిన వారికి కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చైనా మాంజాను పూర్తిగా నిషేధించి ప్రజల ప్రాణాలను రక్షించాలని పలువురు కోరుతున్నారు.

### అప్రమత్తత అవసరం :

- ఎత్తయిన ప్రదేశాలు, భవనాల నుంచి గాలిపటాలు ఎగురవేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి. పెద్దపెద్ద భవనాల పైనుంచి పతంగులు ఎగురవేసేటప్పుడు ఆ భవనానికి పిట్టగోడ ఉండేలా జాగ్రత్తగా చూసుకోవాలి. లేదంటే చిన్నారులు ప్రమాదవశాత్తు పడిపోయే ప్రమాదం ఉంది.
- ఒకవేళ గాలిపటం తెగితే ఎగరేసిన వ్యక్తే మాంజాను తొలగించాలి.
- పిల్లలు రహదారులపై పతంగులతో రాకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి.
- బైక్ పై సందుల్లో, వీధుల్లో వెళ్లేటప్పుడు పరిసరాలు గమనిస్తూ తక్కువ వేగంతో ప్రయాణించాలి.
- ద్విచక్రవాహనంపై ప్రయాణించేటప్పుడు శిరస్త్రాణం మాత్రం పూర్తిగా ధరించాలి. మాంజా వల్ల ప్రమాదం జరిగినా, రోడ్డు ప్రమాదం జరిగినా కాపాడుతుంది.
- గాలిపటాలు ఎగురవేసేందుకు కాటన్, పర్యావరణహిత దారాలను వాడటం మేలు. చైనా మాంజా దారాలు వినియోగించవద్దు.
- విద్యుత్తు తీగలు, చెట్లు, రోడ్లు, పైవంతెనల సమీపంలో పతంగులు ఎగురవేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. రోడ్లపై మాంజా ఉంటే మాత్రం తప్పనిసరిగా పురపాలక సిబ్బంది తొలగించాలి.
- ఎవరైనా చైనా మాంజాను ఉపయోగిస్తే పోలీసులకు సమాచారం అందించాలి.





# 18 వ, తేదీన ఖమ్మం సిపిఐ పార్టీ శతజయంతి ఉత్సవాలు

- సామ్రాజ్య వాద దాడులను వ్యతిరేఖించాలి,
- సిపిఐ కార్యదర్శి జంపాల రవీందర్



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :** ములుగు జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యలయంలో సిపిఐ మండల కార్యదర్శి ముత్యాల రాజు అధ్యక్షతన జరిగిన అయిదు మండలాల సమితి సమావేశంలో పాల్గొన్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ గారు మాట్లాడుతూ కార్మికులు, కర్షకుల, కనీస హక్కుల కోసం, అటవీ హక్కుల చట్టం, ఉపాది హామీ చట్టం, సాదించిన పార్టీ, కనీస వేతనాలు, ఎనిమిది గంటల పనిదినాలకోసం పోరాడిన పార్టీ, ఆవిర్భవించి వందసంవత్సరాలు దాటిన సందర్భములో శతజయంతి ఉత్సవాల పేరుతోని అయిదు లక్షల మందితో ఖమ్మంలో జరిగే భహిరంగ సభను ములుగు జిల్లా నుండి కూడా అదిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు, అలాగే కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం, ప్రశ్నించిన ప్రతీ వ్యక్తిని దోశిగా చూస్తుంది అన్నారు ఇంకా ప్రభుత్వాలు ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలను అమలు చేయాలని అడిగే వాల్లను అర్బన్ నక్సలైట్ల పేరుతోని ప్రచారం చేస్తున్న మతోన్మాద పార్టీల విదానాలపై తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా శతజయంతి ఉత్సవాల వాల్ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగినది ఈ సమావేశంలో పాల్గొన్న వారు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, అమ్జద్ పాష,కుమ్మరి సాగర్, సిపిఐ వెంకటాపూర్, ములుగు, మల్లంపల్లి, గోవిందరావుపేట, తాడ్వాయి కార్యదర్శులు ముత్యాల రాజు, వడి సారయ్య, జక్కుల అయిలయ్య, ఇంజం కొమురయ్య, బుడిమె సదయ్య,కొక్కుల రాజేందర్,శ్రీనివాస్,, చిల్ల రాజు,తదితరులు పాల్గొన్నారు

# ఓటరు జాబితా రూపకల్పనలో తప్పిదాలు ఉండకూడదు

- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :** పొర్పట్లులేని తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీల సహకారం అవసరమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్లో పురపాలక తుది ఓటరు జాబితా రూపకల్పనపై అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ కు సంబంధించి అభ్యంతరాల పై చర్చించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా స్వచ్ఛత ఖచ్చితత్వం ప్రజాస్వామ్యానికి కీలకమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా, అర్హత లేని పేర్లు తొలగించే ప్రక్రియలో రాజకీయ పార్టీలు నిర్మాణాత్మక సూచనలు ఇవ్వాలని కోరారు. ఓటరు నమోదు, మార్పులు, తొలగింపుల పై అభ్యంతరాలు ఉంటే నిర్ణీత గడువులో సమర్పించాలని, ఫీల్డ్ స్థాయిలో విచారణ నిర్వహించి తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ జనగాం సంపత్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యం గెలిచేలా చైతన్యం తీసుకురావాలి_ _ _

- ప్రజల విశ్వాసం పొందితేనే నిజమైన విజయం – మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని, జనవరి 06 (డిడి9 వార్త):** ఎన్నికలు వచ్చినప్పుడు పైసల ప్రలోభాలకు లోనుకాకుండా ప్రజాస్వామ్యం గెలిచేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంగళవారం ముత్తారం మండల కేంద్రంలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ ఓటమి పని చేయకపోవడం వల్ల కాదని, మాయమాటలు, అబద్ధాలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ప్రజలు ఇప్పుడు గ్రహిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడుస్తున్నా ఏ గ్రామంలోనైనా నయాపైసా అభివృద్ధి పనులు జరగలేదని ఆయన ప్రశ్నించారు. పైసలు ఉంటేనే గెలుస్తామని అనుకోవద్దని, డబ్బులు ఎప్పుడూ గెలిపించవని స్పష్టం చేశారు. డబ్బు ప్రభావాన్ని తట్టుకుని ప్రజల విశ్వాసం పొందితేనే నిజమైన విజయం సాధ్యమవుతుందని తెలిపారు. నియోజకవర్గంలో పైసల ప్రలోభాలను మొదలు పెట్టింది మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఏనని, ఎన్నికల సమయంలో ఓటు వేయించుకొని, ఆ తర్వాత నాయకులను కొనుగోలు చేయడం ప్రారంభించారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల నుంచి సర్పంచ్ ఎన్నికల వరకూ పైసల రాజకీయాలు కొనసాగుతున్నాయని అన్నారు. ముత్తారం మండలంలో మంచి రాజకీయ చైతన్యం ఉందని, నాలుగు గ్రామాల్లో సర్పంచ్‌లను గెలిపించుకున్నామని, మరికొన్ని చోట్ల ఒకటి రెండు ఓట్ల తేడాతో ఓటమి ఎదురైందని తెలిపారు. ఎన్నేళ్లుగా ఓట్లు వేస్తున్నా మంథని ఎమ్మెల్యే ప్రజలను పట్టించుకోవడం లేదని, ఇప్పటికీ అనేక గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే పూరిగుడిసెల్లో జీవిస్తున్నారని ఇది పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఎప్పటికైనా కార్యకర్తలే పార్టీకి సుప్రీమని, బీఆర్ఎస్ పార్టీలో కార్యకర్తలకే అత్యంత ప్రాముఖ్యత ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఒకప్పుడు నాయకులు కార్యకర్తలను భయపడేవారని, నేడు కార్యకర్తలే భయపడే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. గెలిచే వరకే ఆదరించి, ఆ తర్వాత మోసం చేస్తున్న పరిస్థితి మారాలని అన్నారు. వంద మందిలో కొందరు తప్పు చేస్తారని, అలాంటి వారిని మిగిలిన కార్యకర్తలు నియంత్రించాలన్నారు. నిజమైన కార్యకర్త మాత్రం పార్టీ, నాయకత్వం నిలబడాలని ప్రశ్నించే తత్వం కలిగి ఉంటాడని చెప్పారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని పుట్ట మధూకర్ ధీమా వ్యక్తం చేశారు.



# అర్హులైన ప్రతి ఒక్కరు పేరు జాబితాలో ఉండాలి

**భూపాలపల్లి జనవరి 6( డి డి 9 వార్త )** ఓటర్ జాబితా ప్రజాస్వామ్యానికి కీలకమని జాబితా రూపకల్పనలో రాజకీయ పార్టీల నాయకులు నిర్మాణాత్మక సూచనలు ఇవ్వాలని కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో పురపాలక తుది ఓటరు జాబితా రూపకల్పనపై అన్నిగుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొరపాటుల్లేని తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీల సహకారం అవసరమని ఆయన తెలిపారు. ఓటరు జాబితా స్వచ్ఛత ఖచ్చితత్వం ప్రజాస్వామ్యానికి కీలకమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా, అర్హత లేని పేర్లు తొలగించే ప్రక్రియలో రాజకీయ పార్టీలు నిర్మాణాత్మక సూచనలు ఇవ్వాలని కోరారు. ఓటరు నమోదు, మార్పులు, తొలగింపులపై అభ్యంతరాలు ఉంటే నిర్ణీత గడువులో సమర్పించాలని, ఫీల్డ్ స్థాయిలో విచారణ నిర్వహించి తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, టీపీఓ సునీల్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లా సమావేశాన్ని విజయవంతం చేయండి

**భూపాలపల్లి జనవరి 6 ( డిడి 9 వార్త )** జిల్లా కేంద్రంలో నిర్వహించే పద్మశాలి సంఘం జిల్లా స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు భాస్కర్ పిలుపునిచ్చారు. మంగళవారం నాడు ఆయన విలేకరుల తో మాట్లాడుతూ ఈ నెల గురువారం 8వ తేదీ ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలో పద్మశాలి కులస్తుల జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడు కామార్థపు మురళి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచెర్ల రామ్ చందర్ రావు ముఖ్య అతిథులుగా హాజరై సంఘ భవిష్యత్ కార్యాచరణపై మార్గదర్శనం చేయనున్నట్లు తెలిపారు. వీరితో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా పద్మశాలి సంఘ నాయకులు కూడా పాల్గొననున్నారని అన్నారు. సమావేశం అనంతరం జిల్లాలో నూతనంగా ఎన్నికైన పద్మశాలి సర్పంచ్‌లు, ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించడంతో పాటు, పద్మశాలి సంఘం నూతన జిల్లా కమిటీ ఎన్నికలు కూడా జరగనున్నట్లు వెల్లడించారు. కావున జిల్లాలోని అన్ని మండలాల నుంచి పద్మశాలి మండల అధ్యక్షులు, కార్యదర్శులు, కుల పెద్దలు, పద్మశాలి కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని అన్ని మండలాల్లో నూతనంగా ఎన్నికైన పద్మశాలి ప్రజాప్రతినిధులు తమ పూర్తి వివరాలను 98485 26216 కు తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బిమనాదుని సత్యనారాయణ, గౌరవ అధ్యక్షుడు భాగవతం బిక్షపతి, పాసిగంటి శ్రీనివాస్, జిల్లా నాయకులు శేర్ కుమారస్వామి, క్యాతం సతీష్ కుమార్, శేకర్ నాని తదితరులు పాల్గొన్నారు.



## ఎక్స్ లెంట్ భాష హై స్కూల్ నందు మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఫరూక్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

**పినపాక, జనవరి 6 (డి డి 9వార్త )..**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం,ఇ బయ్యారం ఎక్స్ రోడ్ నందు గల ఎక్స్ లెంట్ భాష హైస్కూల్లో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు 2026 సందర్భంగా ఆర్టీఏ భద్రాచలం యూనిట్ కార్యాలయం ఆధ్వర్యంలో మంగళవారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం జరిగిందన్నారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఉమర్ ఫరూక్ విద్యార్థినీ విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ కచ్చితంగా ధరించాలని, కారు మరియు ఇతర వాహనాలలో ప్రయాణించేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థుల చేత రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో ఎక్సలెంట్ విద్యాసంస్థల చైర్మన్ యూసఫ్ షరీఫ్, డైరెక్టర్లు ఖాదర్ షరీఫ్, యాకూబ్ షరీఫ్, నర్సారెడ్డి, నరేంద్ర మరియు ప్రిన్సిపాల్ సురేష్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...



## ప్రమాదకరంగా ఉన్న వాహనాన్ని తొలగించాలి

- **కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లాలో ఈ నెల మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర జరుగుతున్న క్రమంలో రాష్ట్ర నలుమూలల నుండి మరియు వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రజలు జాతరకు వస్తున్న క్రమంలో ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారని ప్రధానంగా ఇంచర్ల ఎర్రగట్టమ్మ దగ్గర ఫారెస్ట్ చెక్పోస్ట్ దగ్గర షార్ట్ సర్క్యూట్ కు దగ్ధమైన భారీ క్రేన్ రోడ్డు పక్కనే ఉండడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వెంటనే అధికారులు స్పందించి ఆయా క్రైను అక్కడనుండి తొలగించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నం ప్రవీణ్ అధికారులను కోరారు ప్రమాదకరంగా ఉన్న ఆయా ప్రాంతాన్ని సందర్శించిన కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ మాట్లాడుతూ మహా జాతర సంభవిస్తున్న తరుణంలో వివిధ రాష్ట్రాల నుండి రాష్ట్ర నలుమూలల నుండి అనేకమంది ప్రజలు పెద్దపెద్ద వాహనాలు లారీలు ప్రైవేట్ ట్రావెల్ బస్సులు కార్లు ఇతర వాహనాలలో జాతరకు వచ్చే అవకాశం ఉంది కాబట్టి ములుగు జంగాలపల్లి దాటాక ఇంచర్ల ఎర్రగట్టమ్మ ప్రాంతంలో గత రెండు సంవత్సరాల క్రితం ఎండాకాలంలో వేడికి షార్ట్ సర్క్యూట్ అయిన భారీ క్రేన్ వాహనం రోడ్డు పక్కన అలాగే ఉండడం వల్ల వచ్చిపోయే వాహనాలకు రద్దీకి ప్రమాదం జరిగే అవకాశం ఉంది కాబట్టి వెంటనే ఆయా క్రేన్ వాహనాన్ని అక్కడి నుంచి తొలగించాలని ప్రయాణికులకు ప్రమాదాలు జరగకుండా రహదారుల వెంట ప్రమాద సూచికల బోర్డు మూలమలుపుల బోర్డులు ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది.

# రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో మంథని జెకెఏ షోటోఖాన్ విద్యార్థుల సత్తా

- **బంగారు, వెండి, కాంస్య పథకాలతో మెరిసిన యువ కరాటే క్రీడాకారులు**

**మంథని, జనవరి 06 (డిడి9 వార్త):**

రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో మంథని జె.కె.ఏ షోటోఖాన్ కరాటే మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పథకాలు సాధించి మంథని ప్రాంతానికి గర్వకారణంగా నిలిచారు.

కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన తెలంగాణ స్టేట్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో జె.కె.ఏ షోటోఖాన్ కరాటే అకాడమీ ఇన్స్ట్రక్టర్ కోంద్ర నాగరాజు ఆధ్వర్యంలో 15 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వివిధ విభాగాల్లో పోటీ పడి ప్రతిభ చూపారు.



బ్లాక్ బెల్ట్ కుమితే విభాగంలో డుల్గచ్ దేవాన్ష్, పొట్ల శ్రావణ్ కుమార్లు బంగారు పథకాలు సాధించారు. ఆల్ కలర్ బెల్ట్ విభాగాల్లో సిద్ద శాన్విత (కుమితే) గోల్డ్, కుషాలి (కటా) గోల్డ్, నల్ల సాహితి (కటా) గోల్డ్, కుమితే సిల్వర్, వినయ్ (కటా) సిల్వర్, కుమితే బ్రాంజ్, వేదాన్ష్ (కటా) సిల్వర్, కుమితే బ్రాంజ్, క్రితిక సిల్వర్, కుంట్ట సాయి ప్రణవి కుమితే బ్రాంజ్, సమన్విత కుమితే బ్రాంజ్, మోక్ష (కటా) బ్రాంజ్, నురాజ్ (కటా) బ్రాంజ్, సిద్ద జైన (కటా) బ్రాంజ్ పథకాలు గెలుచుకున్నారు.

ఈ సందర్భంగా పథకాలు సాధించిన క్రీడాకారులను జె.కె.ఏ సౌత్ జోన్ ఇంచార్జ్ రాపోలు సుదర్శన్, తెలంగాణ స్టేట్ ఉపాధ్యక్షుడు నూకల బానయ్య, తెలంగాణ పేటా ఉపాధ్యక్షులు కొమురోజు శ్రీనివాస్, పెద్దపల్లి జిల్లా కరాటే మాస్టర్లు అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

- **శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ముడుసు రాయమల్లు కుటుంబానికి రూ.10,000 సహాయం**

**మంథని, జనవరి 06 (డిడి9 వార్త):**

మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ముడుసు రాయమల్లు కుటుంబానికి లద్నాపూర్ సర్పంచ్ వనం రాంచందర్ రావ్ రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పిన నాయకులు, ఇలాంటి కష్టకాలంలో పార్టీ బాధితుల పక్షాన నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అడ్డూరి శ్రీకాంత్, వార్డు



సభ్యులు దుబాసి విజయ-రంగయ్య, తోట్ల శైలజ-సాగర్, మల్లారపు స్వామి, సీనియర్ నాయకులు స్వామి గౌడ్, రొడ్డ రమేష్, తోట్ల సాయి, అక్కపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఖని న్యాయవాదుల క్రీడా మరియు సాంస్కృతిక కార్యక్రమాలు

**డిడి9వార్త / రామగుండం జనవరి 6:**

జనవరి 26 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బార్ అసోసియేషన్ గోదావరిఖని ఆధ్వర్యంలో క్రీడా మరియు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభించిన శ్రీనివాసరావు అదనపు జిల్లా న్యాయమూర్తి హాజరైన ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి నల్లాల వెంకట్ సచిన్ రెడ్డి మరియు రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ దుర్వ వెంకటేష్,ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీనివాస రావు మాట్లాడుతూ..న్యాయవాదులు నిరంతరం పని ఒత్తిడిలో ఉంటారని క్రీడలు మానసిక ఉల్లాసానికి ఒత్తిడిని దూరం చేయడానికి దోహదం చేస్తాయని ఈ క్రీడా కార్యక్రమాలు స్వర్గీయ గోషిక ప్రకాష్ న్యాయవాది స్మారకార్థం నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు తౌటం సతీష్ ,జనరల్ సెక్రెటరీ సంజయ్ కుమార్, ఉపాధ్యక్షులు దేశెట్టి అంజయ్య, క్రీడా మరియు సాంస్కృతిక కార్యదర్శి ఎరుకల ప్రదీప్ కుమార్, సంయుక్త కార్యదర్శి ముచ్చకుర్తి కుమార్, కోశాధికారి ఉమర్, గ్రంథాలయ కార్యదర్శి పేర్క మనోహర్, కార్యవర్గ సభ్యులు పంగ శంకర్, శోభారాణి, శ్రీధర్, గాదె శ్రీలత, సభ, తబస్సుమ్, సీనియర్ న్యాయవాది చందాల శైలజ, గవర్నమెంట్ ప్లీడరు శాంతన్ కుమార్, గొర్రె రమేష్, గుర్రాల రాజేందర్, ఇరుగురాళ్ల మహేందర్, ఇరుగురాళ్ల సంతోష్, తదితర సీనియర్ జూనియర్ మహిళా న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా సేవే నా లక్ష్యం. పోయిల సతీష్

**డిడి9వార్త / రామగుండం జనవరి 6:**

సేవే లక్ష్యంగ ముందుకు సాగుతున్న నాయకుడు. పోయిల సతీష్.

రామగుండం, గోదావరిఖని మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 44వ డివిజన్ తనకు కుటుంబంలాంటిదని, ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉండడమే తన జీవన విధానమని 44వ డివిజన్ స్వతంత్ర అభ్యర్థి పోయిలా సతీష్ అన్నారు. మాటలకే పరిమితం కాకుండా చూపించే సేవే తన రాజకీయ పునాదని ఆయన పేర్కొన్నారు.డివిజన్‌లో తాగునీటి సమస్యలు, డ్రైనేజీ, రోడ్ల అభివృద్ధి, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. అలాగే మహిళలు, యువతకు అవకాశాలు కల్పించడం, పేదల సమస్యలపై తక్షణ స్పందన తన ప్రధాన ప్రాధాన్యాలని ఆయన స్పష్టం చేశారు.డివిజన్‌లో ఏ సమస్య తలెత్తినా ప్రజల దగ్గరకే వెళ్లి సమస్యను విని, పరిష్కారం చూపే విధంగా పనిచేస్తానని ఆయన అన్నారు. వృద్ధులు గౌరవంగా జీవించాలి, మహిళలు భద్రంగా ఉండాలి, యువతకు సరైన మార్గదర్శనం ఉండాలి, పేద కుటుంబాలకు అండగా నిలవాలి అనే ఆలోచనతోనే ప్రతి రోజూ ప్రజల మధ్యనే ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో 44వ డివిజన్ నుండి స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నట్లు పోయిలా సతీష్ తెలిపారు. పార్టీల గుర్తులకన్నా ప్రజల నమ్మకమే తన బలమని, ప్రజల ఆశీస్సులు, సహకారంతో విజయం సాధించి డివిజన్ అభివృద్ధికి నిజాయితీగా పని చేస్తానని ఆయన మాటిచ్చారు.



# ముత్తారం మండలంలో బీఆర్ఎస్ కీలక సమావేశం

- **పుట్ట మధుకర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు**

**మంథని, జనవరి 06 (డిడి9 వార్త):**
ఈ రోజు మంథని నియోజకవర్గంలోని ముత్తారం మండలంలో నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో మంథని మాజీ శాసనసభ్యులు, మాజీ జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు చేలుకల కిషన్, పులిగంటి రాజేశం బీఆర్ఎస్ పార్టీలో అధికారికంగా చేరారు.

ఈ సందర్భంగా పుట్ట మధుకర్ మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతుందని, గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీలో చేరిన నాయకులు పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని సూచించారు.




ఈ కార్యక్రమంలో నాయకులు ఇట్టం గట్టయ్య , గడ్డం మారుతి పాల్గొనగా, ముత్తారం మండల బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు.

# మేడారం జాతరకు వర్కోడు గుట్ట ప్రధాన రహదారి మరమతులు జరిగేనా..? లేదో

- **ప్రజలలో ఎన్నో ప్రశ్నలు..**
- **భక్తులకు కష్టాలు తప్పవా..?**

**పినపాక, జనవరి 6 (డి డి 9 వార్త)**
మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర సమీపిస్తున్న వేళ వర్కోడు గుట్ట ప్రధాన రహదారి పరిస్థితిపై ప్రజలు, భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి రెండేళ్లకోసారి జరిగే ఈ మహాజాతరకు దేశం నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. ముఖ్యంగా వర్కోడు గుట్ట మార్గం భక్తుల రాకపోకలకు కీలకమైనదిగా ఉండటంతో, ఈ రహదారి మరమతులు జరుగుతాయా? లేదా? అనే ప్రశ్నలు ప్రజల మనసుల్లో మెదులుతున్నాయి. ప్రస్తుతం వర్కోడు గుట్ట ప్రధాన రహదారి గుంతలమయంగా మారింది. కొన్ని చోట్ల పూర్తిగా దెబ్బతిన్న రోడ్డు భాగాలు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, బస్సులు వెళ్లాలంటే ప్రమాదకర పరిస్థితులు ఎదురవుతున్నాయి. వర్షాలు పడితే గుంతల్లో నీరు నిలిచి రోడ్డు పరిస్థితి మరింత దయనీయంగా మారుతోంది. గత మహా జాతర సమయంలో కూడా ఇదే సమస్య ఎదురైనా, ఈసారి అయినా శాశ్వత పరిష్కారం చూపుతారా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మేడారం జాతర సమయం దగ్గరపడుతున్నా ఇప్పటివరకు రహదారి మరమతులపై స్పష్టమైన చర్యలు కనిపించకపోవడం భక్తుల్లో ఆందోళన పెంచుతోందని. అధికారులు ముందస్తుగా పనులు చేపట్టి గుంతలు పూడ్చి, రోడ్డు సాఫీగా చేస్తే తప్ప భక్తులకు ఎంతో ఉపశమనం కలుగుతుందని స్థానికులు అంటున్నారు. లేదంటే జాతర రోజుల్లో ట్రాఫిక్ జామ్‌లు, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలు ఈ మార్గంలో ప్రయాణించాలంటే తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని భక్తులు వాపోతున్నారు. భక్తి ఉన్నా, రహదారి భయం వెంటాడుతోంది అంటూ కొందరు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో అనేకసార్లు రహదారి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, పూర్తి స్థాయిలో పరిష్కారం జరగలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.




**అధికార యంత్రాంగం తక్షణమే మరమతులు చేపట్టాలని..**

ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి తక్షణమే వర్కోడు గుట్ట ప్రధాన రహదారి మరమతులు చేపట్టాలని ప్రజలు, డిమాండ్ చేస్తున్నారు. మేడారం జాతర ప్రతిష్టను, భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని పనులు వేగంగా, నాణ్యతతో పూర్తి చేయాలని కోరుతున్నారు. లేదంటే ఈసారి కూడా భక్తులకు కష్టాలు తప్పవా? అనే ప్రశ్నకు సమాధానం ఎవరు చెబుతారనే ఆందోళన అందరిలో వ్యక్తమవుతోంది...

# 10 తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాల దిశగా కృషి చేయాలి:జిల్లా కలెక్టర్

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 6:**
10వ తరగతి పరీక్షలకు సుమారు 60 రోజుల సమయం ఉందని, ఈ సమయాన్ని సమర్థమంతంగా, ప్రణాళికాబద్ధంగా వినియోగించుకుంటే గొప్ప ఫలితాలను సాధించవచ్చని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా విద్యా శాఖ అధికారి రాజేశ్వర్, ఎంఈఓలు, కాంప్లెక్స్ హెచ్ఎంలతో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ విద్యా శాఖకు సంబంధించి పలు అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కాంప్లెక్స్ హెచ్ఎంల పరిధిలో ఉన్న పాఠశాలల హెచ్ఎంలతో సమీక్షలు నిర్వహించాలని, పదిలో నిదానంగా ఉన్న విద్యార్థులను గుర్తించి, వారి వృద్ధి కొరకు తగిన చర్యలు తీసుకోవాలని, ప్రతి రోజు విద్యార్థులచే అన్ని సబ్జెక్టులను చదివించి, సాధన చేయించాలని, అలాగే విద్యార్థుల చేతి రాతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, తద్వారా మెరుగైన ఫలితాలను రాబట్టవచ్చని వివరించారు. ప్రతి రోజు విద్యార్థుల ప్రగతిని పరిశీలించాలని, ఫిబ్రవరిలో జరగబోయే ఎఫ్ఎల్ఎస్ పరీక్షలో మూడవ తరగతి విద్యార్థులు మంచి సామర్థ్యాలను చూపాలని, ఆ దిశగా ఉపాధ్యాయులు, విద్యార్థులను సన్నద్ధం చేయాలని, జిల్లాను ముందంజలో ఉంచేందుకు పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. అదే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులతో వారి పురోగతి గురించి చర్చించాలని తెలిపారు.విద్యార్థుల వ్యక్తిగత, మానసిక స్థితిగతులను నిత్యం పరిశీలిస్తూ, వారి తల్లిదండ్రులతో తెలుసుకోవాలని, వారికి వేకప్ ఫోన్ కాల్స్ చేయాలని, ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. ఇంగ్లీషు సబ్జెక్టుపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థులకు ఇంగ్లీషు భాష నైపుణ్యతపై మెలకువలు నేర్పాలని తెలిపారు.



ఈ కార్యక్రమంలో ఏసీజీ మందుల శ్రీరాములు, సైన్స్ అధికారి అప్పారావు, ప్లానింగ్ కోఆర్డినేటర్ పూర్ణచందర్, ఏఎస్సీ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి సీతక్క ఆశీర్వాదం... లక్ష్మీదేవి పేట సర్పంచి నిబద్ధత

- **హామీలు ఒక్కటొక్కటి నెరవేరుస్తున్న వైనం**
- **రూ. 15 లక్షలతో సిసి రోడ్డు ఏర్పాటు**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ (సీతక్క) ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచన మేరకు వెంకటాపూర్ మేజర్ గ్రామ పంచాయతీ లక్ష్మీదేవిపేట గ్రామంలో సర్పంచ్ బొమ్మకంటి వంశావతీరమేష్ నూతన సి.సి రోడ్లను శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొమ్మకంటి వంశావతీరమేష్ ,ఉప సర్పంచ్ కొండ తిరుపతి, గ్రామ వార్డు మెంబర్లు, ముఖ్య నాయకులు ,మరియు యువజన నాయకులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా బడే నాగజ్యోతి జన్మదిన

- **ఆసుపత్రిలో రోగులకు అన్నదానం**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రమేష్ రెడ్డి, బిక్షపతి, చంద్రమౌళి, భవాని ఇతరులు ములుగు జిల్లా కేంద్రంలో ములుగు మాజీ జెడ్పీ చైర్పర్సన్ నియోజకవర్గ టిఆర్ఎస్ ఇంచార్జ్ బడే నాగజ్యోతి జన్మదిన వేడుకలు టిఆర్ఎస్ పార్టీ భవన్లో ఘనంగా నిర్వహించడం జరిగింది తదుపరి ఏరియా హాస్పిటల్ లో అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.





# ఎస్సీ రిజర్వేషన్ పోరాట సమితి ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జిగా అక్కపాక సంపత్ కుమార్

- **20 శాతం ఎస్సీ రిజర్వేషన్ సాధనకు పూర్తి బాధ్యతతో పని చేస్తా**

**మంథని, జనవరి 06 (డిడి9 వార్త):**
ఎస్సీ రిజర్వేషన్ పోరాట సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జిగా అక్కపాక సంపత్ కుమార్‌ను నియమించారు. మంగళవారం హైదరాబాద్‌లో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, ఎస్సీ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్త రవి నివాసంలో సంపత్ కుమార్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన డాక్టర్ పిడమర్త రవికి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీలకు 20 శాతం రిజర్వేషన్ సాధన లక్ష్యంగా పూర్తి బాధ్యతతో, నిబద్ధతతో పని చేస్తానని పేర్కొన్నారు. సమితి బలోపేతానికి, ఎస్సీ హక్కుల సాధనకు క్షేత్రస్థాయిలో ఉద్యమాన్ని మరింత బలపరుస్తానని ఆయన స్పష్టం చేశారు.





# విద్యుత్ అధికారుల ప్రజా బాట

- **క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కరిస్తున్న డి ఈ నాగేశ్వరరావు**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

విద్యుత్ ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా ములుగు డిఈ పులుసం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ములుగు మండలంలోని బండారుపల్లి గ్రామంలో వ్యవసాయ రైతులకు మరియు వినియోగ దారులకు అవగాహన కల్పించారు. రైతులు విద్యుత్తు ప్రమాదాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, స్వంతంగా విద్యుత్తు మరమ్మత్తులు చేపట్టరాదని తెలిపారు. ఏదైనా సమస్యలు ఉంటే సిబ్బందికి తెలియపరచాలని సూచించారు.

అలాగే మోటార్లవద్ద కెపాసిటర్ల వలన కలిగే ప్రయోజనాలు ,

ఆటో స్టార్టర్ వలన కలిగే దుష్ప్రభావాలు వారికి వివరించారు.

ఈ సందర్భంగా రైతులసమస్యను తీర్చడానికి SS/30 మీద 100 కెవిఏ నియంత్రికను అమర్చి, ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ములుగు ఏఈ శ్రీ బానోతు రవి మరియు సిబ్బంది సాయికుమార్ బడితల మరియు రైతులు పాల్గొన్నారు.

# తోక పేరుతో చలామణి అవుతున్న శ్రీ చైతన్య గ్లోబల్ ఎడ్జ్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

- **ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం డిమాండ్**

**పెద్దపల్లి బ్యూరో, జనవరి 06 (డిడి9 వార్త):**

అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో తోక పేరుతో చలామణి అవుతున్న శ్రీ చైతన్య గ్లోబల్ ఎడ్జ్ పాఠశాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని రామగుండం మండల విద్యాధికారి జింక మల్లేష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ విషయాన్ని ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...., గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని సంజయ్ గాంధీ నగర్‌లో ఉన్న శ్రీ చైతన్య గ్లోబల్ ఎడ్జ్ పాఠశాల 'గ్లోబల్ ఎడ్జ్' అనే తోక పేరుతో చలామణి అవుతూ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, ప్రాంత ప్రజలను మోసం చేస్తున్నదని ఆరోపించారు. జీవో ఎంఎస్ నెంబర్ 91ను పాటించకుండా, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల యాజమాన్యం వ్యవహరిస్తోందని విమర్శించారు.

విద్యాబుద్ధులు నేర్పించాల్సిన పాఠశాలలే తప్పుడు ప్రచారాలకు పాల్పడితే సమాజానికి ఏ సందేశం వెళ్తుందనే విషయాన్ని అధికారులు ఆలోచించాలని ఆయన ప్రశ్నించారు. నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న శ్రీ చైతన్య గ్లోబల్ ఎడ్జ్ పాఠశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, తోక పేర్లను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రామగుండం కార్పొరేషన్ కార్యదర్శి మాతంగి సాగర్, గొడిసెల ప్రణీత్, తడిగుప్పుల సాయి అను, జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



# గురుకుల పాఠశాలల్లో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో(మరిపెడ బంగ్లా) జనవరి 6:**



ఉమ్మడి గురుకుల ప్రవేశ పరీక్ష 2026కు నోటిఫికేషన్ విడుదల అయిందని 5వ తరగతి నుంచి రాష్ట్రంలోని 9వ తరగతి వరకు ప్రవేశాలకు తెలంగాణ గురుకుల పాఠశాలల్లో 202627 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాల కోసం నిర్వహించే ఉమ్మడి గురుకుల ప్రవేశ పరీక్ష 2026 కు సంబంధించిన నోటిఫికేషన్ విడుదలైనట్లు తెలంగాణ గిరిజన సంక్షేమ మరిపెడ మినీ గురుకులం ప్రధానోపాధ్యాయురాలు పి.మైథిలి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ప్రవేశ పరీక్ష ద్వారా 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు వివిధ గురుకులల్లో ప్రవేశాలు కల్పించనున్నట్లు ఆమె పేర్కొన్నారు.అర్హులైన విద్యార్థులు ఆన్లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్లైన్ దరఖాస్తుల ప్రక్రియ 11122025 నుండి ప్రారంభమై 21012026 వరకు కొనసాగుతుందని తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల కుల ధృవీకరణ,ఆదాయ ధృవీకరణ,ఆధార్ కార్డు ,జనన ధృవీకరణ,పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, మొబైల్ నెంబర్ తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.దరఖాస్తు ఫీజుగా రూ.100 మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని వెల్లడించారు.ప్రవేశ పరీక్షను 22 022026 (ఆదివారం) రోజున ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ పరీక్ష ద్వారా కింది సంస్థల్లో ప్రవేశాలు కల్పించనున్నారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థలు,తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యా సంస్థలు, బీసీ సంక్షేమ గురుకుల విద్యా సంస్థలు,తెలంగాణ గురుకుల విద్యా సంస్థలు,విద్యార్థుల తల్లిదండ్రులు, అభ్యర్థులు,www. tgcet.cgg.gov.in వెబ్ సైట్ లోకి వెళ్లి పూర్తి వివరాలు తెలుసుకుని ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని ప్రధానోపాధ్యాయురాలు పి.మైథిలి ఒక ప్రకటనలో తెలిపారు.గురుకులాల్లో నాణ్యమైన విద్య, వసతి, భోజనం, మెరుగైన భవిష్యత్తు అవకాశాలు లభిస్తాయని,అదేవిధంగా 4వ తరగతి 5వ తరగతి పిల్లలందరూ ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలి అని మరిపెడ మినీ గురుకులం ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు.ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# పేరూరు ఆశ్రమ పాఠశాలలో మాక్ పార్లమెంట్ కార్యక్రమం

**వాజేడు, జనవరి 6 (డీడీ9 వార్త):**

ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని పేరూరు ఆశ్రమ పాఠశాలలో కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన కల్పించారు.

మాక్ పార్లమెంట్ కార్యక్రమంలో లోకసభ నిర్వహణ, సభలో జరిగే చర్చలు, స్పీకర్ పాత్ర, ప్రశ్నోత్తరాల సమయం, బిల్లుల ప్రవేశం వంటి అంశాలను విద్యార్థులు కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శించారు. విద్యార్థులు ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులు, ప్రతిపక్ష నేతల పాత్రలను పోషిస్తూ దేశ సమస్యలపై చర్చలు నిర్వహించడం ఆకట్టుకుంది. సభా మర్యాదలు పాటిస్తూ మంత్రులు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చే విధానాన్ని విద్యార్థులు అద్భుతంగా ప్రదర్శించారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్రి మాట్లాడుతూ, కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ ఇలాంటి వినూత్న కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో చైతన్యం నింపడం అభినందనీయమన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ లూర్థూరాజు, పేరూరు సర్పంచ్ గోడ్డే సరోజిని, ఉపాధ్యాయులు, కాఫేడ్ సంస్థ కోఆర్డినేటర్లు గోండి హనుమంత్, కామేష్, యానిమేటర్లు నరేష్, ఇందిర, ఉష, పద్మ, భాస్కర్, రమాదేవి, స్వరూప, సుజల, ప్రసాద్‌లతో పాటు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 6:**

ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) సన్నాహక ప్రక్రియను ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో పక్కాగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ స్పష్టం చేశారు. తుది ఓటరు జాబితాను పక్కాగా రూపొందించాలన్నారు. జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ఓటరు జాబితాపై జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో మంగళవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం నియమ, నిబంధనలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, ఒక్కో పోలింగ్ కేంద్రం వారీగా బీఎల్ఓల తో మ్యాపింగ్ ను పక్కాగా జరిపించాలని,



అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా పూర్తి వివరాల పరిశీలన జరపాలని ఆదేశించారు. ఓటరు జాబితా రూపకల్పనలో ఎలాంటి తప్పిదాలు ఉండకూడదని, ఒత్తిళ్ళు, ప్రలోభాలకు లొంగకుండా పూర్తి పారదర్శకంగా జాబితా ఉండాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ జాబితాలో బోగస్ ఓటర్లు ఉండరాదన్నారు. కొత్తగా విలీనం అయిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ, క్షేత్రస్థాయిలో పరిశీలన జరపాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, రెవిన్యూ కె. అనిల్ కుమార్, డిపిఓ హరి ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, సిపిఓ శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి మారినేని వెంకన్న, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సురేష్ నాయుడు, అజయ్, శ్యామ్, రాజమౌళి, బొమ్మ వెంకటేశ్వర్లు, ఫరీద్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకుల సమన్వయంతో సైబర్ నేరాల కట్టడి:ఎస్పీ

**పల్లె వాణి మహబూబాబాద్ జనవరి 6:**

జిల్లా వ్యాప్తంగా పెరుగుతున్న సైబర్ నేరాలు, ఆర్థిక మోసాల నియంత్రణలో భాగంగా జిల్లా ఎస్పీ శబరీష్ బ్యాంకు మేనేజర్లు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలు, ఫేక్ కాల్స్, ఫిషింగ్ లింక్స్, క్యూఆర్ కోడ్ మోసాలు, ఆన్‌లైన్ లోన్లు మరియు ఇన్‌స్టంట్ లోన్ల పేరుతో జరుగుతున్న మోసాలపై విస్తృతంగా చర్చించారు.ఇటీవలి కాలంలో ఆర్థిక మోసాలు అధికమవుతున్న నేపథ్యంలో బ్యాంకు ఉద్యోగులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు. ముఖ్యంగా బ్యాంకు ఉద్యోగులపై నిఘా, సున్నితమైన లావాదేవీలపై కఠిన పర్యవేక్షణ ఉండాలని తెలిపారు.ఏటిఎం కేంద్రాల్లో భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, సరిపడా లైటింగ్, సక్రమంగా పనిచేసే సీసీటీవీ కెమెరాలు, డోర్ లాకింగ్ సిస్టమ్ తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బ్యాంకు లోపలి సెక్యూరిటీ వ్యవస్థలు, ఫైళ్ల భద్రత మరింత పటిష్టంగా ఉండాలని తెలిపారు.బ్యాంకుల్లో పనిచేసే సెక్యూరిటీ గార్డులు, సిబ్బందికి ఎస్ఓపీలపై స్పష్టమైన అవగాహన కల్పించాలని, విధుల్లో అప్రమత్తత తప్పనిసరిగా పాటించాలని సూచించారు. బ్యాంకు పని వేళల్లోనే కాకుండా కార్యాలయం మూసిన అనంతరం కూడా భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.కస్టమర్లు తమ ఏటిఎం పిన్, ఓటీపీ, సీవీవీ, ఖాతా వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ తెలియజేయకూడదని, ఈ విషయంపై బ్యాంకులు తరచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. సైబర్ మోసాలకు గురైన వారు ఆలస్యం చేయకుండా వెంటనే 1930 హెల్ప్‌లైన్ లేదా cybercrime.gov.in ద్వారా ఫిర్యాదు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రజల ఆర్థిక భద్రత కోసం పోలీస్ శాఖ, బ్యాంకులు సమన్వయంతో పనిచేయాలని, భవిష్యత్తులో ఇలాంటి సమీక్ష సమావేశాలు నిరంతరం నిర్వహిస్తామని ఎస్పీ శబరీష్ తెలిపారు.ఈ సమావేశంలో డీఎస్పీ అడ్మిన్ గంద్రతి మోహన్, టౌన్ డీఎస్పీ తిరుపతిరావు, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ నరేందర్, రూరల్ సీఐ సరవైయ్య, బయ్యారం సీఐ రవికుమార్‌తో పాటు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.




# సమర్ రెడ్డి పుట్టినరోజు సందర్బంగా 325మంది విద్యార్థులకి షూస్ పంపిణీ

**డిడి9వార్త / రామగుండం జనవరి 6:**

ఈరోజు స్థానిక గాంధీనగర్ గాంధీ పార్క్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గోదావరిఖని వాస్తవ్యులైన పిన్నింటి రవీందర్ రెడ్డి సరళ దంపతుల మనవడు పిన్నింటి సమర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గాంధీపార్క్ లో ఈరోజు 325మంది విద్యార్థిని విద్యార్థులకు రూ 140000/ విలువచేసే షూస్ ను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి రాజ్ ఠాకూర్ చేతుల మీదు గా విద్యార్థిని విద్యార్థులకు షూస్ ను వారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ. ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని పిన్నింటి రవీందర్ రెడ్డి ని మరియు శ్రావణ్ రెడ్డి ని అభినందించారు . నాలుగవ తరగతి విద్యార్థిని శివన్య నృత్యాన్ని అభినందించి సన్మానించి నగదు బహుమతి నీ అందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య కారకులైన ఉపాధ్యాయుడు నల్ల రవి ని అభినందించారు .ఈ కార్యక్రమంలో రామగుండం ఎంఈఓ జింక మల్లేశం, కాంప్లెక్స్ హెచ్ఎం ఎ.మల్లారెడ్డి, హెచ్ఎఫ్ రాంబాబు ,ఐలేని రాంరెడ్డి, పిన్నింటి శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మెంతల దేవేందర్ రెడ్డి, బుచ్చిరెడ్డి, బాలసాని స్వామి గౌడ్, కొక్కిరాల శ్రీనివాస్ రావు, కంది రవీందర్ రెడ్డి, మరియు దాతలైన రవీందర్ రెడ్డి, కుటుంబ సభ్యులు, మరియు పాఠశాల యొక్క ఉపాధ్యాయిని ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.




# చైనీస్ మాంజాపై 'ఉక్కుపాదం'

- **విక్రయించినా, నిల్వ ఉంచినా జైలుకే భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ హెచ్చరిక**
- **జిల్లా వ్యాప్తంగా పోలీసుల ప్రత్యేక నిఘా.. రవాణా సంస్థలపై కూడా కఠిన చర్యలు**

**భద్రాచలం జనవరి 6 డిడి9 వార్త**

సంక్రాంతి పండుగ వేళ నిషేధిత చైనీస్ మాంజా విక్రయాలు,వాడకంపై కఠిన చర్యలు తీసుకొనబడుతాయని భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మంగళవారం ఒక ప్రకటనను విడుదల చేశారు. పక్షుల స్వేచ్ఛకు,అమాయక వాహనదారుల ప్రాణాలకు ముప్పుగా పరిణమిస్తున్న ఈ ప్రమాదకరమైన మాంజాను ఎవరైనా రహస్యంగా విక్రయించినా,నిల్వ ఉంచినా ఉపేక్షించే ప్రసక్తే లేదని అన్నారు.నిబంధనలు అతిక్రమించిన వారిపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పండుగ పూట గాలిపటాలు ఎగురవేయడం సంప్రదాయమే అయినప్పటికీ,అది ఇతరుల ప్రాణాలకు ముప్పుగా మారకూడదన్నారు.చైనీస్ మాంజా పర్యావరణానికి తీవ్ర హాని కలిగిస్తుందని తెలిపారు. ఇది మట్టిలో కలిసిపోక ఏళ్ల తరబడి అలాగే ఉండిపోతుందని తెలిపారు.

పర్యావరణ పరిరక్షణ చట్టం1986 ప్రకారం ప్రభుత్వం చైనీస్ మాంజా తయారీ,విక్రయం,నిల్వ,వినియోగంపై పూర్తిస్థాయి నిషేధం విధించడం జరిగిందని సూచించారు. ఈ నిషేధాన్ని కఠినంగా అమలు చేసేందుకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గారి ఆదేశాలతో భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసినామని తెలిపారు. భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా అన్ని గాలిపటాల విక్రయ కేంద్రాలు,చిన్న కిరాణా దుకాణాలు,అనుమానిత గోదాములపై CCS మరియు స్థానిక పోలీసులతో సంయుక్తంగా ఆకస్మిక దాడులు నిర్వహిస్తామని అన్నారు.కేవలం విక్రయదారులే కాకుండా,ఇతర రాష్ట్రాల నుంచి భద్రాచలానికి అక్రమంగా ఈ నిషేధిత మాంజాను రవాణా చేస్తున్న ట్రాన్స్‌పోర్ట్ ఏజెన్సీలు,పార్శిల్ సర్వీసులపైనా నిఘా పెంచామని,వారి ప్రమేయం ఉన్నట్లు తేలితే ఏజెన్సీ యజమానులపైనా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లల విషయంలో బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.చైనీస్ మాంజాలో ప్లాస్టిక్,ఇతర సింథటిక్ పదార్థాలతో పాటు గాజు పెంకుల మిశ్రమం పూతగా ఉంటుందని,దీని వల్ల ద్విచక్ర వాహనదారుల మెడలు తెగిపోవడంతో పాటు, పిల్లల వేళ్లు తెగిపోయే ప్రమాదం ఉందని అన్నారు.అంతేకాకుండా,ఇందులో ఉండే మెటాలిక్ పదార్థాల వల్ల విద్యుత్ తీగలకు తగిలినప్పుడు షాక్ కొట్టి పిల్లలు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు.పట్టణ పౌరులు కూడా సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని పోలీస్ శాఖ తరపున విజ్ఞప్తి చేశారు. తమ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా గుట్టుచప్పుడు కాకుండా నిషేధిత చైనీస్ మాంజా విక్రయిస్తున్నట్లు లేదా నిల్వ చేసినట్లు గమనిస్తే వెంటనే డయల్ 100కు ఫోన్ చేసి గానీ,ఏఎస్పీ కార్యాలయ ఫోన్ నంబరు 8712682104 కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.






# వరి నారుమడి రక్షణ చర్యలు

**మంథని, జనవరి 06 (డిడి9 వార్త):**

ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో వరి నారు సరిగా పెరగకపోవడం, ఆకులు ఎరుపు రంగులోకి మారడం, జింక్ లోపం వంటి సమస్యలు కనిపించే అవకాశం ఉంది. ఈ సమస్యలు తలెత్తకుండా రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. చలి ప్రభావాన్ని తగ్గించేందుకు సాయంత్రం వేళ నారుమడిలోని నీటిని పూర్తిగా తీసివేసి, పగటి వేళ మాత్రమే నీటిని పెట్టుకోవాలి. జింక్ లోపం వల్ల ఆకులపై తుప్పు మచ్చలు ఏర్పడితే లీటర్ నీటికి 2 గ్రాముల చొప్పున జింక్ సల్ఫేట్ కలిపి పిచికారీ చేయాలి. అదేవిధంగా ఇనుప ధాతు లోపం వల్ల లేత ఆకులు తెల్లగా మారినట్లయితే, లీటర్ నీటికి అన్నభేది 5 గ్రాములు మరియు నిమ్మ ఉప్పు 1 గ్రాము కలిపి పిచికారీ చేయడం వల్ల మంచి ఫలితం కనిపిస్తుంది. ఈ సూచనలను పాటిస్తే వరి నారు ఆరోగ్యంగా పెరిగి మంచి దిగుబడికి దోహదపడుతుంది.



# రాజేశ్వరరావు పల్లెలో అంగన్వాడీ యూనిఫాంల పంపిణీ

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామ పంచాయతీ పరిధిలో గల రాజేశ్వర రావు పల్లి అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు గ్రామ సర్పంచ్ వంశవతి బొమ్మ కంటి ఉపసర్పంచి కొండ తిరుపతి, వార్డు సభ్యులు వినయ్లు చేతుల మీదుగా విద్యార్థులకు యూనిఫామ్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ కొండ మాధవి, వార్డు సభ్యురాలు మూడు లీల, సెంటర్ పరిధిలోని మహిళలు పిల్లలు పాల్గొన్నారు.

## ఇంటిపేరు మార్పు దిద్దుబాటు కోసం స్వీయ ప్రకటన

**జనగామ టౌన్, జనవరి6,(డిడి9 వార్త)**

జనగామ జిల్లా నర్మేట మండలానికి చెందిన గూడూరు రాజు (తండ్రి: సిద్ధయ్య), వయస్సు 34 సంవత్సరాలు (పుట్టిన తేదీ: 19021991) తన ఇంటిపేరు మార్పు దిద్దుబాటు కోసం సంబంధిత అధికారులకు స్వీయ ప్రకటన సమర్పించారు. తన ఆధార్ కార్డు నంబర్ 7982 0264 2836లో ఉన్న వివరాలు తల్లిదండ్రుల వల్ల జరిగిన పొరపాట్ల కారణంగా తప్పుగా నమోదు అయ్యాయని, అదే యూఐడి చిరునామాలో ఆధార్ డేటా దిద్దుబాటు ప్రక్రియ ఇప్పటికే పూర్తయిందని ఆయన తెలిపారు. ఇకపై తన పేరు మాడ్గుల సంఘాని రాజు, తండ్రి పేరు మాడ్గుల సంఘాని జయరాజుగా అన్ని ప్రభుత్వ, అధికారిక మరియు ఇతర సంబంధిత రికార్డుల్లో నమోదు చేయాల్సిందిగా ఆయన కోరారు. ఈ మార్పుకు సంబంధించిన అన్ని అవసరమైన పత్రాలను సంబంధిత అధికారులకు జతపరిచినట్లు పేర్కొన్నారు. తన పేరు, ఇంటిపేరు మార్పు దిద్దుబాటు కోసం ఈ స్వీయ ప్రకటనను అధికారికంగా అమలు చేస్తున్నానని, పై వివరాలన్నీ తనకు తెలిసినంత వరకు నిజమని గంభీరంగా ధృవీకరిస్తున్నట్లు గూడూరు రాజు తెలిపారు. పైన పేర్కొన్న వివరాలు ఏవైనా తప్పుగా ఉన్నట్లయితే, భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) 236 మరియు 336 సెక్షన్ల ప్రకారం వచ్చే చట్టపరమైన పరిణామాలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయన స్పష్టం చేశారు.



# సింగరేణి కంపెనీ స్థాయి హాకీ పోటీలు ప్రారంభం

- **జవహర్‌లాల్ నెహ్రూ క్రీడా మైదానంలో జీఎం డి. లలిత్ కుమార్ చేతుల మీదుగా లాంఛన ప్రారంభం**

**పెద్దపల్లి బ్యూరో, జనవరి 06 (డిడి9 వార్త):**

సింగరేణి వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కంపెనీ స్థాయి హాకీ క్రీడా పోటీలు జవహర్‌లాల్ నెహ్రూ క్రీడా మైదానంలో ప్రారంభమయ్యాయి. ఆర్జీ-1 జీఎం డి. లలిత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరణ చేసి టాస్ వేసి పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హాకీ పోటీలు క్రీడాకారుల్లో ఆత్మవిశ్వాసం, క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తాయని తెలిపారు. గెలిచిన జట్లను ఫైనల్స్‌కు పంపి కోల్ ఇండియా స్థాయిలో పోటీలకు ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధికారులు, సంఘ నాయకులు, వివిధ ఏరియాల క్రీడాకారులు పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.15,000 గౌరవ వేతనం చెల్లించాలి

- **నిత్యవసరాలు, గ్యాస్, కోడిగుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలి : ఏఐటీయూసీ డిమాండ్**

**పెద్దపల్లి బ్యూరో, జనవరి 06 (డిడి9 వార్త):**

మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులకు నెలకు రూ.15,000 గౌరవ వేతనం చెల్లించాలని ఏఐటీయూసీ రామగుండం నగర అధ్యక్షులు అబ్దుల్ కరీం, ప్రధాన కార్యదర్శి శనిగరపు చంద్రశేఖర్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం ఎంఈవో జింక మల్లేష్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. నిత్యవసరాలు, గ్యాస్, కోడిగుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని, పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని కోరారు.

# ప్రజా బాట కార్యక్రమం విజయవంతం చేయాలి

- **ములుగు సూపరిండెంట్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆనందం**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**



పొలం (ప్రజా) బాట కార్యక్రమాన్ని విజయవంతం ములుగు సూపరిండెంట్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆనందం అన్నారు. వినియోగదారులకు ప్రధానంగా రైతులకు క్షేత్రస్థాయిలో ఏర్పడ్డ సమస్యలు పరిష్కరించడంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. వినియోగదారులు కూడా విద్యుత్ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని ఆయన తెలిపారు.





# భక్తులతో కిక్కిరిసిన మేడారం

- **మహాజాతరకు ముందే భారీ సంఖ్యలో భక్తుల రాక**
- **అమ్మవార్లకు మొక్కులు, ప్రత్యేక పూజలు**
- **జాతర సమీపిస్తున్నా పూర్తి కాని పనులు**
- **జనవరి 15 డెడ్‌లైన్‌లోపు ఏర్పాట్లు పూర్తయ్యేనా?**

**ఏటూరునాగారం క్రైం,జనవరి,(డిడి9 వార్త):**

ప్రపంచ ప్రసిద్ధ మేడారం మహాజాతర సమీపిస్తున్న నేపథ్యంలో "జాతరకు వేళాయె" అంటూ భక్తులు మూకుమ్మడిగా మేడారం వైపు తరలివస్తున్నారు. మహాజాతరకు ఇంకా దాదాపు 20 రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి.

తెలంగాణ రాష్ట్రం నుంచే కాకుండా పొరుగురాష్ట్రాలు, దేశం నలుమూలల నుంచి, విదేశాల నుంచికూడా భక్తులు వాహనాల ద్వారా మేడారానికి చేరుకుంటున్నారు. దారులన్నీ మేడారం వైపే అన్నట్టుగా భక్తుల రాకతో పరిసర ప్రాంతాలు కిటకిటలాడుతున్నాయి.

**ఏరియా వారీగా సెక్టోరియల్ అధికారులు**

మహాజాతర నిర్వహణలో భాగంగా జాతర పరిసర ప్రాంతాలను 12 విభాగాలుగా విభజించి, అన్ని శాఖలకు చెందిన అధికారులను సెక్టోరియల్ అధికారులుగా నియమించారు. ప్రతి ఏరియాలో విధులు నిర్వహించేందుకు అధికారులు సిద్ధమవుతున్నప్పటికీ, ఎర్పాట్ల వేగంపై భక్తులు సందేహం వ్యక్తం చేస్తున్నారు.

**ఈసారి అడవిదారుల అభివృద్ధి లేనట్లేనా?**

మేడారం జాతర సందర్భంగా ప్రతీ సంవత్సరం పస్రా, తాడ్వాయి, ఊరట్టం, చిన్నబోయినపల్లి, కన్నెపల్లి, పడిగాపురం-ఎలుబాక ప్రాంతాల నుంచి వచ్చే అడవిమార్గాలను అభివృద్ధి చేయడం పరిపాటిగా ఉంటుంది. కానీ ఈసారి ఆయా దారుల అభివృద్ధికి నిధులు కేటాయించలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో అడవిదారులపై దృష్టి సారించకపోవడం భక్తుల్లో ఆందోళన కలిగిస్తోంది.

**అమ్మవార్లకు భక్తుల మొక్కులు**

లక్షలాది మంది భక్తులు మేడారానికి చేరుకొని సమ్మక్క-సారలమ్మలకు తనివితీర మొక్కులు చెల్లించుకుంటున్నారు.

కోరికలు తీర్చిన తల్లులకు భక్తులు నగదు కానుకలు,బెల్లం (నిలువెత్తు బంగారం),ప్రత్యేక పూజలు

సమర్పిస్తూ కోట్ల రూపాయల విలువైన కానుకలు అర్పిస్తున్నారు.

**ట్రాఫిక్ – పార్కింగ్ ఏర్పాట్లు**

జాతరకు వచ్చిన భక్తులు జంపన్న వాగు మార్గం, ఆర్టీసీ వై జంక్షన్ నుంచి గ్రామంలోకి ప్రవేశిస్తున్నారు.


ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు పోలీసులు వాహనాలను నిర్దేశిత పార్కింగ్ స్థలాలకు మళ్లిస్తున్నారు

# కన్నాయిగూడెం ఎంపీడీవో ఆఫీస్‌పై అధికారుల నిర్లక్ష్యపు నీడ... చెరువుగా మారిన పైకప్పు, వృథా అవుతున్న తాగునీరు

**కన్నాయిగూడెం, డిడి9వార్త:-**

కన్నాయిగూడెం ఎంపీడీవో కార్యాలయం అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా మారింది. కార్యాలయ భవనం పైభాగంలో ఏర్పాటు చేసిన నీటి ట్యాంక్ లీకేజీ కావడంతో ప్రతిరోజూ తాగునీరు వృథాగా పోతోంది. ఈ సమస్య నెలలుగా ఉన్నప్పటికీ పట్టించుకునే నాథుడు లేకపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని రగిలిస్తోంది. లీకేజీ కారణంగా భవనం పైకప్పుపై నీరు నిలిచిపోయి అక్కడ చిన్నపాటి చెరువులను తలపించే పరిస్థితి ఏర్పడింది. దీని వల్ల పైకప్పు సీతలవ్యవస్థగా.. ఎప్పుడైనా ప్రమాదం సంభవించే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. పైగా నిల్వ నీటితో దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధులు వ్యాపించే ముప్పు పొంచి ఉందని హెచ్చరిస్తున్నారు.

ప్రభుత్వ కార్యాలయమే ఇలా ఉంటే ఇక గ్రామాల్లో పరిస్థితి ఎలా ఉంటుందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒకవైపు నీటి కొరతతో ప్రజలు అల్లాడుతుంటే, మరోవైపు అధికారిక భవనాలపై నీరు నిర్లక్ష్యంగా వృథా అవుతుండడం ప్రజాధనం దుర్వినియోగానికి పరాకాష్టగా మారిందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. చిన్న మరమ్మత్తుతో పరిష్కారమయ్యే సమస్యను ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేయడం వెనుక కారణాలేమిటన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. తక్షణమే లీకేజీని సరిచేసి, భవనం భద్రతను కాపాడడంతో పాటు పరిశుభ్రత చర్యలు చేపట్టాలని, లేకపోతే ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు..ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలని మండల ప్రజలు కోరుతున్నారు






# బి జె పి,పార్టీ జనగామ మండల సన్నాహక సమావేశం

**డిడి9వార్త / రామగుండం జనవరి 6:**

భారతీయ జనతా పార్టీ జనగామ మండలం అధ్యక్షులు గుండబోయిన భూమయ్య ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల సన్నాక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సమావేశానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విచ్చేసినారు రావుల రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.... రాబోయే కార్పొరేటర్ ఎన్నికలలో రామగుండం నియోజకవర్గ లో భారతీయ జనతా పార్టీ బిజెపి జెండా ఎగరవేయాలని బిజెపి అభ్యర్థులను అత్యధిక సంఖ్యలో గెలిపించుకునే దిశగా కార్యకర్తలు అందరు కూడా పనిచేసే రామగుండం కార్పొరేషన్ కైవసం దిశగా పనిచేయాలని చెప్పి దిశా నిర్దేశం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పెద్దపెల్లి జిల్లా దళిత మోర్చా అధ్యక్షులు మచ్చ విశ్వాస్, బిజెపి పెద్దపల్లి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మామిడి రాజేష్

జనరల్ సెక్రటరీ ఇరుగురాల శివ కుమార్, బండారి శ్యామ్, జనగామ శివరాం, మామిడి సంపత్, తడగొండ నర్సయ్య, అంకార్ భారత్, పిట్టలా కొమురయ్య, కుమ్మరి మల్లేష్, విశనాథ్, పృథ్వి, పంగ రవి, హర్ష, అధిక సంఖ్యలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా పోస్ట్‌కు సర్పంచ్ స్పందన

- అశ్విని ఆవేదనకు 'ఆసరా'
- నడవలేని స్థితిలో ఉన్న బాధితురాలికి పెన్షన్ మంజూరు చేయించిన కిషోర్ నాయక్
- యువ సర్పంచ్ గుగులోత్ కిషోర్ నాయక్ చొరవకు సర్వత్రా ప్రశంసలు

**బూర్గంపాడు సారపాక, జనవరి 06 (డిడి9 వార్త)**

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న సారపాక మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గుగులోత్ కిషోర్ శివరాం నాయక్ మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారు.

సోషల్ మీడియాలో వెలువడిన ఒక బాధితురాలి ఆవేదనకు తక్షణమే స్పందించి, నడవలేని స్థితిలో ఉన్న పేద మహిళకు ఆసరా పెన్షన్ మంజూరు చేయించడంలో కీలక పాత్ర పోషించి ఒక పేద ఆడబిడ్డకు అండగా నిలిచి తన మానవత్వాన్ని చాటుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సారపాక పరిధిలోని విజయనగర్ కాలనీకి చెందిన బొగ్గ అశ్విని అనే మహిళ గత కొంతకాలంగా తీవ్రమైన ఇన్ఫెక్షన్‌తో బాధపడుతూ నడవలేని స్థితిలో ఉంది. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఆమె కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందకపోవడంతో స్థానికులు ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమాచారం తెలుసుకున్న వెంటనే స్పందించిన సర్పంచ్ కిషోర్ నాయక్ స్వయంగా బాధితురాలి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అశ్వినికి తెలంగాణ ప్రభుత్వ డిసేబిలిటీ సర్టిఫికెట్ ఉన్నప్పటికీ సాంకేతిక కారణాల వల్ల ఏడాది కాలంగా పెన్షన్ నిలిచిపోయిన విషయం గుర్తించారు. అనంతరం స్థానిక





ఎంపీడీవో (MPDO)తో మాట్లాడి ప్రత్యేక చొరవ తీసుకొని పెన్షన్ ప్రక్రియను ఆన్‌లైన్‌లో పూర్తి చేయించారు. వచ్చే ఫిబ్రవరి నెల నుంచి అశ్వినికి ఆసరా పెన్షన్ అందేలా చర్యలు తీసుకున్నారు. సర్పంచ్ చొరవతో బాధిత కుటుంబంలో ఆనందం వెల్లివిరియగా, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సమస్యలపై సత్వర స్పందన, సేవా దృక్పథంతో పనిచేస్తున్న యువ సర్పంచ్ తీరును ప్రజలు, రాజకీయ విశ్లేషకులు ప్రశంసిస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుగులోత్ కిషోర్ శివరాం నాయక్ మాట్లాడుతూ, "కష్టాల్లో ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా నా వంతు కృషి చేస్తాను. ప్రజల సేవే నా ప్రధాన కర్తవ్యం" అని తెలిపారు.

# మన్య సీమ మహిళా సంఘం నూతన మండల కమిటీ ఎన్నిక

- మన్య సీమ మహిళ సంఘం నూతన మంగపేట మండల అధ్యక్షురాలుగా పడిగ సంధ్య ఎన్నిక

**మంగపేట జనవరి 06డీడీ9 వార్త**



ములుగు జిల్లా మంగపేట మండలం కేంద్రంలో మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మంగపేట మండల అధ్యక్షుడు తాటి నాగరాజు అధ్యక్షతన నూతన మన్య సీమ మహిళ కమిటీ ఎన్నిక ఏర్పాటు చేసినారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు గొప్ప వీరయ్య హాజరై మాట్లాడుతు షెడ్యూల్ ఏరియా ఏజెన్సీ ప్రాంతంలో భారత రాజ్యాంగం ఆదివాసులకు కల్పించిన 5వ 6వ షెడ్యూల్ ఆదివాసి గిరిజన చట్టాలు 1/59 ,1/70, పెసా చట్టాలు అమలుకై పోరాడి మన హక్కులు సాధించుకోవలని మహిళా మణులు కూడా పురుషులతో సమానం గా పోరాడిన చరిత్ర ఆదివాసి సమాజానికి ఉన్నది సమ్మక్క సారక్క రాణి దుర్గావతి లాగా జల్ జంగిల్ జిమిన్ అంటూ భూమి నీరు అడివి పై హక్కుల కై పోరాడిన కొమరం భీం, మొదటి తరం స్వతంత్ర సమరయోధుడు బిరుస ముండా,లగా 5వ 6వ షెడ్యూల్ రాజ్యాంగ రూపకర్త జైపాల్ సింగ్ ముండా, సొయం గంగులు, రాంజీ గుండు, గంటందొర, మల్లు దొర, లా స్ఫూర్తితో పోరాడి భారత రాజ్యాంగం ఆదివాసులకు కల్పించిన హక్కులను చట్టాలను జీవోలను సాధించుకోవాలని పిలుపునిచ్చారు అదేవిధంగా మన్యసీమ నూతన కమిటీ సభ్యులుకు కండువాలు కప్పి ఆహ్వానించారు అధ్యక్షులుగా పడిగ సంధ్య, ఉపాధ్యక్షులు నాలి సౌందర్య, దన్నూరి కుమారి, కోశాధికారి పూనెం రమణ, ప్రధాన కార్యదర్శి పూసం సావిత్రి, కార్యవర్గ సభ్యులు మట్టి తిరుమల, ఇర్ప రజిత, సుతారి ప్రమీల, గండికోట ప్రమీల, ముక్తి సమ్మక్క, పిజ్జా నవ్య, లు ఎన్నికయ్యారు ఈ కార్యక్రమానికి మన్య సీమ మహిళ జిల్లా నాయకురలు ఇర్ప అరుణ, తోలేం సౌమ్య, మన్యసీమ జిల్లా నాయకులు తోలేం నరసింహారావు, అనేబోయిన సమ్మయ్య,ఆక తిరుమల రావు, తోలేం సుధాకర్, గొప్ప చంద్రకాంత్, జోగ బాబు, తదితరులు పాల్గొన్నారు,

# క్షేత్ర స్థాయిలో విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు ప్రజాబాట

- గ్రామస్థులు పడుతున్న విద్యుత్ కష్టాలపై అధికారులకు వివరిస్తున్న లంక మల్లారం సర్పంచ్..

**మణుగూరు. జనవరి 6 (డి డి 9వార్త)**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని లంకమల్లారం గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా, గతంలో ఏర్పాటు చేసిన కరెంట్ ఫోల్స్ మధ్య గల దూరం ఎక్కువగా ఉండటంతో మీటర్ల సర్వీస్ వైర్లు తెగిపడి పలు ప్రమాదాలను ప్రజలంతా ఎదురుకొంటున్నామన్నారు. ఒకరింటి మీద నుండి మరొక ఇంటిపై సప్లై ఉండటంతో నూతన నిర్మాణాలకు ఇబ్బందిగా ఉందని ప్రజలు వాపోయారు. కొన్ని విద్యుత్ ఫోల్స్ రోడ్డు సైడ్ కాకుండా ఇంటి లోపల కనెక్షన్స్ ఉండటంతో ఆ వీధి రోడ్డంతా చీకటిమయంగా ఉంటున్నాయని అధికారులకు సర్పంచ్ తెలియజేశారు. కరెంట్ అజిస్ట్మెంట్ లేక నిత్యం వీధి లైట్లు వెలుగుతూనే ఉన్నాయన్నారు. కరెంట్ డ్రాప్ఔట్ ఎక్కువగా ఉంటుంది అని నూతన కరెంట్ ఫోల్స్ ఏర్పాటు చేయాలని కోరారు. సోలార్ సిస్టంతో స్మశాన వాటిక మోటరుకు కరెంట్ సప్లై ఏర్పాటు చేయవలసింది సంబంధిత సిబ్బందిని లంకమల్లారం సర్పంచ్ కోరాడమైనది. తదుపరి రైతులకు సరైన విద్యుత్ అందించి వ్యవసాయ సాగుకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. అవసరమైతే రైతులకు అదనపు సర్వీస్ మోటర్లకు నూతన కనెక్షన్స్ అందించే విధంగా చూడాలన్నారు. వ్యవసాయ సాగులో పనికి రాని ఫోల్స్ ను తొలిగించి అవసరమైన చోట ఏర్పాటు చేయాలన్నారు. ట్రాన్స్ఫార్మర్ కు విద్యుత్ క్యాపాసిటి సరిపోకుంటే అదనంగా మరొక విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను నియమించాలని అధికారులను సర్పంచ్ పూనెం రమేష్ కోరడమైనది. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఏఈ లారెన్స్, లైన్ మ్యాన్ శ్రీను, ఏఎల్ఎం సంపత్ కుమార్, అసిస్టెంట్ వర్కర్ విజయ్, గ్రామస్తులు బొగ్గం సత్యం, కణితి సుబ్బారావు, గనిబోయిన సుధీర్, పూసం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# బిట్స్ పాఠశాలలో స్కూలు బస్సులను తనిఖీ చేసిన ఆర్టీవో

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా కేంద్రంలో గల బిట్స్ పాఠశాలలో రవాణాశాఖ అధికారులు స్కూల్ బస్సులను తనిఖీ చేయడం జరిగింది. అదేవిధంగా జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని విద్యార్థులకు రోడ్డు భద్రత గురించి వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేస్తూ అందరూ ట్రాఫిక్ రూల్స్ మీద అవగాహన కలిగి ఉండాలని రవాణా శాఖ అధికారి బారాగాడి శ్రీనివాస్ తెలియజేశారు దీంతోపాటు రోడ్డు భద్రత పట్ల మరియు ట్రాఫిక్ రూల్స్ పట్ల విద్యార్థులకు క్విజ్ మరియు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో 80 మంది విద్యార్థులు పాల్గొనగా ముగ్గురు విద్యార్థులకు మొదటి ద్వితీయ తృతీయ బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రవాణాశాఖ అధికారులు బారాగాడి శ్రీనివాస్ వై.వినోద్ రెడ్డి మరియు రవాణా శాఖ సిబ్బంది బిట్స్ పాఠశాల ప్రిన్సిపాల్ రజనీకాంత్ మేనేజ్మెంట్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# అంజన్నకు అభిషేకం... రామయ్యకు కల్యాణం

**భద్రాచలం, జనవరి 6 డిడి9 వార్త**

భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి వారి ఆలయ ఆవరణలో ఉన్న దాసాంజనేయస్వామికి మంగళవారంను పురస్కరించుకొని తమలపాకులతో ప్రత్యేక అభిషేకం నిర్వహించారు . అలాగే శ్రీ సీతారామచంద్రస్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యహావచనం, కంకణదారణ, జీలకరబెల్లం, మాంగల్యదారణ, వేద ఆశీర్వచనం నిర్వహించారు.



## లిమ్కా బుక్ రికార్డు సాధించిన విద్యార్థులను అభినందించిన కలెక్టర్ రిజ్వాన్ పాషా, అడిషనల్ కలెక్టర్లు..

**జనగామ, జనవరి 6 డిడి9 వార్త**

జనగామ జిల్లాలో అబ్బాస్ తైక్వాండో అకాడమీ విద్యార్థులు హైదరాబాద్ సరూర్ నగర ఇండోర్ స్టేడియంలో జరిగిన లిమ్కా బుక్ రికార్డులో ప్రదర్శన ఇచ్చి జనగామ జిల్లా నుండి 20 మంది లిమ్కా బుక్ రికార్డు సాధించడం గొప్ప విషయం అని ఈరోజు జనగామ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు, మాస్టర్ అబ్బాస్ కి, ప్రపంచ రికార్డు సాధించిన బానోత్ రుద్ర, అనూష లకు రిజ్వాన్ పాషా IAS గారు అభినందనలు తెలిపారు. వీరితో పాటు జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్లు పింకేష్ కుమార్ IAS, బెన్ షాలోం IAS గార్లు కూడా విద్యార్థులకు మెడల్స్ వేసి, సర్టిఫికెట్స్ అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో Social VOICE FOUNDATION అధ్యక్షులు మంగళంపల్లి రాజు, ప్రముఖ కాంట్రాక్టర్ శ్రీహరి గారు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు..



## జాతీయస్థాయి బెంచ్ ప్రెస్ పోటీలకు ఎంపీకైన భద్రాద్రి జిల్లా జట్టు

- **జిల్లా జనరల్ సెక్రటరీ జి వి రామిరెడ్డి.**

**భద్రాచలం, జనవరి 6 డిడి9 వార్త**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన బెంచ్ ప్రెస్ క్రీడాకారులు డిసెంబర్ 13, 14 తేదీలలో ఖమ్మంలో జరిగిన బెంచ్ ప్రెస్ పోటీలలో బంగారు పతకాలు సాధించి ఈ నెల 7 నుంచి 11 వరకు హర్యానా లోని ఫరిదాబాద్ లో జరిగే జాతీయ స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలకు భద్రాద్రి జిల్లా కి చెందిన వి. మల్లేష్, డి వి శంకర్ రావు, రంగారావు, భవానీశంకర్, రవీందర్ రెడ్డి, ఎస్ నాగరాజు, హర్షద్, పాండురజు, సి హెచ్ నాగరాజు, బి శేషు, అనే క్రీడా కారులు ఎంపికయ్యారు.. వీరు గతంలో అనేక జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో, సత్తా చాటినట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ ఎంపికైన క్రీడాకారులను పట్టణ ప్రముఖులు, రాజకీయ నాయకులు, పలు క్రీడా సంఘాల నాయకులు, తదితరులు అభినందించారు.




## రైతులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి

**భూపాలపల్లి జనవరి 6 ( డిడి 9 వార్త )**

విత్తనాలు, యూరియా సరఫరా తదితర విషయాల్లో రైతులకు ఎ విధమైన ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు ఆయన రబీ సాగుకు నీటి లభ్యత, ఎరువుల సరఫరాపై ఇరిగేషన్, వ్యవసాయ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం మొక్కజొన్న 29 వేల ఎకరాలు, వరి 97,570 ఎకరాల్లో సాగవుతున్నట్లు పేర్కొన్నారు. యూరియా కొరత లేదని స్పష్టం చేస్తూ, ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచే యూరియా విక్రయాలు ప్రారంభించాలన్నారు. విత్తనాలు, ఎరువుల అందుబాటును నిరంతరం తనిఖీలు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 2,600 మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ స్టాక్ అందుబాటులో ఉందని, అవసరాన్ని బట్టి ఎప్పటికప్పుడు ఇండెంట్లు పెట్టాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. రైతులకు ఇబ్బందులులేకుండా రద్దీ నియంత్రణకు అదనపు యూరియా కౌంటర్లు ఏర్పాటు చేయాలని, అలాగే ఒకేసారి కాకుండా విడతల వారీగా యూరియా పంపిణీ చేయాలని తెలిపారు. వేసవి కాలంలో మైనర్, మేజర్ నీటి వనరుల కింద పంటల సాగు, నీటి లభ్యత తదితర అంశాలపై వ్యవసాయ, ఇరిగేషన్ శాఖల మధ్య సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, ఇరిగేషన్ అధికారులు బసవ ప్రసాద్, తిరుపతిరావు, వ్యవసాయ శాఖ ఏడీలు, ఇరిగేషన్ డీఈలు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి ముంగిట 'గిరి మాల్'

- **సరికొత్త హంగులతో గిరిజన ఉత్పత్తుల విక్రయం**
- **శ్రీరామనవమి నాటికి ప్రారంభించాలని ఐటీడీఏ పీవో బి. రాహుల్ ఆదేశం**
- **అటవీ ఫలాలు, సేంద్రియ ఉత్పత్తులకు ప్రత్యేక వేదిక**



**భద్రాచలం, జనవరి 6 డిడి9 వార్త**

అత్యాధునిక హంగులతో చూపరులకు ఆకట్టుకునేలా గిరిజనులకు ప్రకృతి పరంగా లభించి ఆరోగ్యాన్ని ఇచ్చే అటవీ వస్తువులతో పాటు అన్ని రకాల వస్తువులు లభించేలా ఐటీడీఏ ద్వారా గిరి మాల్ త్వరలో ప్రారంభించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు.

మంగళవారం నాడు తన ఛాంబర్ లో డీఆర్డీఏ మరియు ఐటీడీఏ అధికారులు ఐటీసీ అధికారులతో భద్రాచలం పట్టణంలో గిరి మాల్ ఏర్పాటు చేయడానికి ఆయన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా ఖమ్మంలో ఎస్ హెచ్ జి మహిళలు ఏర్పాటు చేసిన షాపింగ్ మాల్టు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదివాసి గిరిజన గ్రామాలలో గిరిజనులకు అడవులలో దొరికే అటవీ ఫలాలు కుంకుడుకాయలు, కరక్కాయలు, చింత చిగురు, ఇప్పపువ్వులతో పాటు ప్రజలందరికీ అవసరమయ్యే అన్ని రకాల వస్తువులను సరసమైన ధరలలో విక్రయించడం జరుగుతుందని అన్నారు. చూపరులకు మరియు కొనుగోలుదారులకు ఆకట్టుకునేలా భద్రాచలం పట్టణంలో ఉన్న జిసిసి గిరిజన బజార్ ను సరికొత్తగా డిజైన్ చేసి పనులు ప్రారంభించాలని ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్ కు ఆదేశించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న రైతుల వివరాలు మరియు పండించే పంటల వివరాలు వారు సరఫరా చేసే ప్రొడక్ట్స్ కు సంబంధించిన వివరాలు సేకరించాలని అగ్రికల్చర్ ఆఫీసర్ ఉదయ్ కుమార్ కు ఆదేశించారు. అనంతరం గిరి మాల్ లో ఏ వస్తువులు ఎక్కడ అమర్చాలో వాటికి సంబంధించిన ర్యాకులు ఇతర ఫర్నిచర్ ఏర్పాట్లు అలాగే సామాన్లు భద్రపరిచే స్టోర్ రూమ్ నకు సంబంధించిన ప్రతిపాదనలు రూపొందించాలని అన్నారు. మార్చి నెలలో పూర్తిస్థాయిలో పనులు పూర్తి అయిపోయి శ్రీరామనవమి నాటికి గిరి మాల్ట్ ప్రారంభించడానికి అధికారులు వారికి అప్పగించిన పనులను చాలా బాధ్యతగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డి ఎం జి సి సి సమ్మయ్య, ఐటీసీ డిఎం చంగల్ రావు, డి ఈ హరీష్, టి ఏ శ్రీనివాస్, జేడీఎం హరికృష్ణ, డి ఆర్ డి ఏ సిబ్బంది ఎం ఎస్ ఎం ఈ గ్రూప్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుప్రమాదాల నివారణకు చర్యలు

**మహాదేవపూర్ జనవరి 6 ( డిడి 9 వార్త )**



జిల్లా ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు పోలీస్, రవాణా, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, జాతీయ రహదారుల, ఐరాడ్ డీఆర్ ఎం అధికారులు మండలంలో ప్రమాదాలకు కారణమవుతున్న అంశాలు, రహదారి లోపాలు, సైన్ బోర్డుల లేమి, మలుపులు, లైటింగ్ సమస్యలు తదితర అంశాలపై మంగళవారం నాడు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మండల కేంద్రంలోని బొమ్మాపూర్ క్రాస్, పల్లెప్రకృతి వనం వద్ద రహదారులను పరిశీలించారు. ప్రమాదాలు పునరావృతం కాకుండా భద్రతా చర్యలు చేపట్టాలని, అవసరమైన మరమ్మత్తులు, సైన్ బోర్డుల ఏర్పాటు, వేగ నియంత్రణ చర్యలు అమలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా వాహన దారులుs రోడ్డు భద్రత నిబధనలను ఉల్లంగిస్తే భారీ జరిమానా తప్పవని జిల్లా రవాణా శాఖ అధికారులు హెచ్చరించారు. కార్యక్రమంలో రవాణా శాఖ అధికారి మహమ్మద్ సంధాని, కాటారం డిఎస్పీ సూర్యనారాయణ, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, ఐరాడ్ డిఆర్ ఎం లక్ష్మణ్, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు పవనకుమార్, శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

## రాజుపేటలో అంబెడ్కర్ యూత్ ఆధ్వర్యంలో మెగా వాలీబాల్ టోర్నమెంట్

**మంగపేట జనవరి 06డీడీ 9వార్త**

రాజుపేట గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని రాజుపేట అంబెడ్కర్ యూత్ ఆధ్వర్యంలో ములుగు & భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల స్థాయి మెగా వాలీబాల్ టోర్నమెంట్ ను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టోర్నమెంట్ 09012026 రోజున రాజుపేట గ్రామంలో జరగనుందని, దీనికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి & స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరీ అనసూయ సీతక్క హాజరుకానున్నారని తెలిపారు. ఈ వాలీబాల్ పోటీలకు వివిధ జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొననున్నారని పేర్కొన్నారు. విజేతలకు నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.

**బహుమతుల వివరాలు**
**ఈ విధంగా ఉన్నాయి:**

మొదటి బహుమతి ₹20,000/
రెండవ బహుమతి ₹10,000/
మూడవ బహుమతి ₹8,000/
నాల్గవ బహుమతి ₹5,000/

టోర్నమెంట్ లో పాల్గొనదలచిన జట్లు 0801 2026 సాయంత్రం లోపు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, నమోదు చేసుకున్న జట్లకే పోటీల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని నిర్వాహకులు స్పష్టం చేశారు.

జట్టు నమోదు కోసం 8333968778, 7013413102, 9347980395 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

ఈ క్రీడా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రామ ప్రజలు, యువత, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై సహకరించాలని రాజుపేట అంబెడ్కర్ యూత్ మేనేజ్ మెంట్ కోరింది.



# గిరిజన ప్రతిభకు ఐటీడీఏ–ఐటీసీ అండ

- గిరిజన విద్యార్థుల ఉన్నత చదువులకు 'ల్యాప్‌టాప్' భరోసా
- ఐటీడీఏ పీవో రాహుల్, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా పంపిణీ
- 25 మంది ప్రతిభావంతులకు రూ. 25 లక్షల విలువైన ల్యాప్‌టాప్‌ల అందజేత
- గిరిజనుల విద్యకోసం పిఓ రాహుల్ కృషి అభినందనీయం - ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు
- విద్యుత్ తోనే ఉజ్వల భవిష్యత్తు -- ఐటీడీఏ పీఓ బి రాహుల్




**భద్రాచలం, జనవరి 06 ( డిడి9 వార్త )**

ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలంటే విద్య ఒక్కటే సరైన మార్గమని, ఆ చదువును నిర్లక్ష్యం చేయకుండా కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం భద్రాచలం ఐటీడీఏ సమావేశ మందిరంలో ఐటీసీ సంస్థ సౌజన్యంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. ఐఐటీ, ఎన్ఐటీ వంటి ప్రతిష్టాత్మక సంస్థల్లో సీట్లు సాధించిన 25 మంది గిరిజన విద్యార్థులకు, స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుతో కలిసి ఆయన ల్యాప్‌టాప్‌లను పంపిణీ చేశారు.

**చదువుతోనే గిరిజనుల అభివృద్ధి**

ఈ సందర్భంగా పీవో రాహుల్ మాట్లాడుతూ, గిరిజన గురుకులాల్లో చదివి జాతీయ స్థాయి విద్యాసంస్థల్లో సీట్లు సాధించి, ఇతర రాష్ట్రాల్లో చదువుకుంటున్న విద్యార్థులు తల్లిదండ్రులకు, ఐటీడీఏకు మంచి పేరు తెస్తున్నారని ప్రశంసించారు. "నేటి డిజిటల్ యుగంలో ఉన్నత చదువులకు ల్యాప్‌టాప్ తప్పనిసరి. విద్యార్థుల విన్నపం మేరకు ఐటీసీ సహకారంతో రూ. 25 లక్షల వ్యయంతో వీటిని అందజేస్తున్నాం. విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా కొత్త కోర్సులు నేర్చుకోవాలి. ఆన్‌లైన్ క్లాసుల ద్వారా ఇతర పిల్లలకు ట్యూషన్లు చెబుతూ సొంతంగా ఖర్చులకు సంపాదించుకోవాలి" అని ఆయన సూచించారు.

**విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు -- ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు**

భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ, ఐటీడీఏ పీవో చొరవతో గిరిజన విద్యలో అనేక సంస్కరణలు వచ్చాయన్నారు. "ఉద్దీపకం వర్క్ బుక్స్ ద్వారా గిరిజన పిల్లల్లో విద్యా ప్రమాణాలు పెరిగాయి. అలాగే కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం విద్యార్థులకు దిశానిర్దేశం చేస్తోంది. ఐటీసీ సంస్థ పాఠశాలలకు డైనింగ్ హాళ్లు, క్రీడా సామాగ్రి, వాష్ రూమ్స్ నిర్మిస్తూ అండగా నిలవడం అభినందనీయం" అని పేర్కొన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో డాక్టర్లు, ఇంజనీర్లుగా ఎదిగి తమ సేవలను తిరిగి గిరిజన ప్రాంతాలకు అందించాలని ఆయన కోరారు.

**రూ. 30 వేల ఆర్థిక సహాయం అందజేత**

ఇదే కార్యక్రమంలో దమ్మపేట మండలం రెడ్మలపాడు గ్రామానికి చెందిన శ్రీవిద్య అనే విద్యార్థిని ఎల్ఎల్బి (LLB) చదవడానికి రూ. 30 వేల ఆర్థిక సహాయం చెక్కును అధికారులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) డేవిడ్ రాజ్, గురుకులం ఆర్.సి.ఓ అరుణకుమారి, ఐటీసీ డిఎం చెంగల్ రావు, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులు చదువుకోలేరు... చదువు కోనుక్కోవాలి

- నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని పోరాడుతాం
- సావిత్రిబాయి స్ఫూర్తితో శాస్త్రియ విద్యా విధానం కోసం ఉద్యమిస్తాం
- ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయండి
- హైదరాబాదులో జనవరి 25 నుంచి 28 వరకు జాతీయ మహాసభలు
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ యం.మమత




**వైరా, జనవరి 6,డిడి 9వార్త :**

భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో నూతన విద్యా విధానం 2020 పేరుతో విద్యా రంగంపై జరుగుతున్న దాడికి వ్యతిరేకంగా శాస్త్రియ విద్యా విధానం కోసం ఉద్యమించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ యం.మమత పిలుపునిచ్చారు. నూతన విద్యా విధానం పేరుతో విద్యారంగంపై జరుగుతున్న దాడిని అరికట్టాలని, పేద కుటుంబాల విద్యార్థులు చదువు కోనుక్కోని చదువుకోలేరని, కులవృత్తులు చేసుకుని బ్రతకాల్సిన పరిస్థితులు వస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఐద్వా వైరా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభల సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "నూతన విద్యా విధానం నేటి సవాళ్లు" అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రి భాయి పూలే చిత్రపటానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.నవీన జ్యోతి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఐద్వా వైరా డివిజన్ నాయకురాలు మచ్చా మణి అధ్యక్షతన జరిగిన సెమినార్ లో యం.మమత మాట్లాడుతూ నూతన విద్యా విధానం 2020 పేరుతో జరుగుతున్న విద్యా ప్రయివేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. నాడు మనువాదం, మూఢాచారాలకు వ్యతిరేకంగా సావిత్రిబాయి పూలే పోరాటం సాగించారని, మహిళల చదువు కోసం, సమానత్వం కోసం, హక్కుల కోసం సావిత్రి భాయి పూలే జీవితాంతం కృషి చేశారని గుర్తు చేశారు. మహిళల జీవితాల్లో విప్లవాత్మక మార్పుల కోసం ఆమె తన జీవితాన్ని పూర్తిగా అంకితం చేసి పోరాడిన విధానం నేటి మహిళలందరికీ ఆదర్శనీయం అన్నారు. నూతన విద్యా విధానం పేరుతో ప్రభుత్వ పాఠశాలలను మూసివేస్తున్నారని, కళాశాలల ఫీజులు భారీగా పెంచుతున్నారని తెలిపారు. దీనివలన ప్రభుత్వ విద్యా రంగం, బాలికల విద్య ప్రమాదంలో పడుతుందని, ఇటువంటి చర్యలతో సమాజంలో మహిళల విద్యాభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. ఐద్వా లక్ష్యాలైన స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సమానత్వం, మహిళా విముక్తి కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. మహిళలంతా సమిష్టిగా పోరాడి హక్కులు సాధించుకోవాలని సూచించారు. హైదరాబాదులో జరిగే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని యం.మమత పిలుపునిచ్చారు. జనవరి 25న హైదరాబాద్ లోని ఎన్టీఆర్ గ్రౌండ్ లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ మహాసభలు 'సామ్రాజ్యవాదాన్ని ఎదిరించండి మనువాదాన్ని ఓడించండి - మహిళా హక్కులను కాపాడండి' అనే నినాదంతో సాగుతాయని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో తొలిసారి జరిగే ఐద్వా జాతీయ మహాసభలు, బహిరంగ సభకు మహిళలు పెద్ద ఎత్తున తరలి రావాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ప్రవీన్, ఐద్వా డివిజన్ సహాయ కార్యదర్శి తోట కృష్ణవేణి, ప్రభుత్వ జూనియర్ కళాశాల స్టాఫ్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# చిన్నారులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేసిన సర్పంచ్ మంద కరుణ

**బోనకల్,జనవరి06,(డీడీ9 వార్త):**

మండల పరిధిలోని గోవిందపురం ఎల్ గ్రామంలో సర్పంచ్ మంద కరుణ మంగళవారం ఎస్సీ కాలనీ అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు ప్రభుత్వం అందించిన ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మురళి, అంగన్వాడి టీచర్ ఎచ్చు విజయ,నాలుగో వార్డ్ మెంబర్ జెట్టెం వీరబాబు, ముత్తారపు కరుణ, షేక్ లాల్ బి, ఆదూరి ఇందిరా, జీ ప్రమీల, అంగన్వాడీ ఆయా నారపోగు శిరీష. చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.



# భాగ్యలక్ష్మి మోటార్స్ మొదటి వార్షికోత్స వేడుకలు

**బోనకల్,జవనరి06,(డీడీ9 వార్త):**

భాగ్యలక్ష్మి మోటార్స్ మొదటి వార్షికోత్సవం షోరూం లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ యువ నాయకులు బీపీ నాయక్ విని యోగదారులకు మోటార్ బైక్ లను అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఈ రోజు చాలా ప్రత్యేకమైన రోజు. భాగ్యలక్ష్మి మోటార్స్ మొదటి వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ప్రారంభరోజు నుంచి ఇప్పటివరకు మీరు చేసిన ప్రయాణం అద్భుతం.

మొదట్లో చిన్న బృందంతో ప్రారంభమైన ఈ సంస్థ, మీ అందరి సహకారం, కష్టం మరియు నమ్మకంతో ఈ రోజు ఇక్కడికి చేరుకుంది. కస్టమర్లు మీ పైన పెట్టిన విశ్వాసం, సిబ్బంది చూపిన అంకితభావం - ఇవన్నీ మీ విజయానికి మూలస్తంభాలు. మీ సేవలు, నాణ్యత మరియు కస్టమర్ సంతృప్తికి ప్రాధాన్యత ఇవ్వడం వల్లే సంస్థ ఈ స్థాయికి చేరుకున్నది.

భాగ్యలక్ష్మి మోటార్స్ పేరులోనే భాగ్యం, లక్ష్మి ఉన్నాయి. అదే మనకు దొరికింది మీ అందరి ఆశీర్వాదం, మద్దతుతో ఈ మొదటి సంవత్సరంలో మీరు ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నారు కానీ వాటిని అధిగమించి ముందుకు సాగారు. ఇది మీ బృందం యొక్క బలం, ఐక్యతకు నిదర్శనం.

భవిష్యత్తులో మరింత ఎదగాలి, మరిన్ని కస్టమర్లకు మంచి సేవలు అందించాలి. కొత్త ఆలోచనలు, కొత్త సేవలతో సంస్థను మరింత బలోపేతం చేయాలని కోరారు.

ఈ సందర్భంగా మా యజమానులకు, సిబ్బందికి, కస్టమర్లకు, మద్దతు ఇచ్చిన అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రావినూతల గ్రామ సర్పంచ్ భూక్యా బద్రు నాయక్, బోనకల్ గ్రామ ఉప సర్పంచ్ బానోత్ కొండ, మధిర గాంధీపథం కన్వీనర్ పాసంగులపాటి కోటేశ్వరరావు, సీపీఎం మండల నాయకులు తెల్లాకుల శ్రీనివాసరావు, సీపీఎం గ్రామ కార్యదర్శి, వార్డు సభ్యులు ఉప్పర శ్రీను, రిటైర్డ్ ఆఫీసర్ సెలేరు, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## మంచినీటి సరఫరా కు అంతరాయం కలగకుండా రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలి..

- **ఆర్ & బి అధికారులకు మరియు మిషన్ భగీరథ అధికారులకు వివరిస్తున్న సర్పంచ్ & ఉప సర్పంచులు..**

**మణుగూరు. జనవరి 6 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని సమితిసింగారం గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను మంగళవారం నాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల. సురేష్ లు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. స్థానిక ప్రజల మంచినీటి సరఫరా కు ఎటువంటి అంతరాయం కలగకుండా రహదారి విస్తరణ పనులను చేపట్టాలని అధికారులకు సూచించారు.

పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు రహదారి విస్తరణ పనులు శరవేగంగా,నాణ్యతా ప్రమాణాలతో జరుగుతున్నాయని వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కుంట.రవి, కిలారి.శ్రీకాంత్, మరియు మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈ లక్ష్మి, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ మరియు ఆర్ & బి సిబ్బంది రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఎలక్ట్రిక్ బైక్ షోరూం వార్షికోత్సవ సభకు హాజరై కేక్ కట్ చేసిన ఉప సర్పంచ్

**బోనకల్,జనవరి06,(డీడీ9 వార్త):**

బోనకల్ మండల కేంద్రంలో వత్సవాయి రోడ్డు నందు గత సంవత్సరం జనవరి 6వ తారీఖున భాగ్యలక్ష్మి ఎలక్ట్రిక్ బైక్ షో రూమ్ను ప్రారంభించారు. సోమవారం మొదటి వార్షికోత్సవం సందర్భంగా తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో బోనకల్ ఉపసర్పంచ్ బానోతు కొండ హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఉప సర్పంచ్ మాట్లాడుతూ ఎలక్ట్రిక్ బైకుల వలన పెట్రోలు ఖర్చు తగ్గి డబ్బు ఆదాముతోందని, అంతేకాకుండా పొల్యూషన్ రహిత వాతావరణాన్ని కల్పించడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ షోరూమ్ నిర్వహిస్తున్న తోటపల్లి రమేష్ భాగ్యలక్ష్మి లకు అభినందనలు తెలియజేశారు. బీపీ నాయక్ మాట్లాడుతూ ఎలక్ట్రిక్ బైక్ వలన కరెంటు కూడా పెద్దగా ఖర్చు కాదని కాబట్టి అందరూ ఎలక్ట్రిక్లకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలియజేశారు. ఇంకా వార్డు నెంబర్ ఉప్పర శ్రీను ,పాసంగులపాటి కోటేశ్వరరావు మాట్లాడినారు. ఈ వార్షికోత్సవ సభకు రావినూతల గ్రామ సర్పంచ్ భూక్య బద్రు నాయక్, ఎలక్ట్రిక్ బైక్ వినియోగదారులు షేక్ షెలార్, జానకి రాములు, లాజరు,, పెద్దప్రోలు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారమే లక్ష్యం

- **'ప్రజా బాట'లో సర్పంచ్ పూనెం కృష్ణ**
- **1, 2, 3 వార్డుల్లో పర్యటించిన సర్పంచ్ బృందం**
- **క్షేత్రస్థాయిలో ఫిర్యాదుల స్వీకరణ.. అధికారులకు కీలక ఆదేశాలు**




**భద్రాచలం, జనవరి 6 డిడి9 వార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా బాట' కార్యక్రమం భద్రాచలంలో ఉత్సాహంగా సాగుతోంది. క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యలను పరిష్కరించి వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (NPDCL) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని భద్రాచలం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ మంగళవారం 1, 2, 3 వార్డులలో నిర్వహించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ గారు వార్డుల్లో కలియతిరుగుతూ ప్రజల కష్టాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. లోఓల్టేజీ సమస్యలు, వేలాడుతున్న విద్యుత్ తీగలు, పాడైపోయిన మీటర్లు వంటి అంశాలపై ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను అక్కడికక్కడే విద్యుత్ అధికారులతో రికార్డు చేయించారు. నమోదైన ప్రతి సమస్యను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

**స్థానిక సమస్యలపై ప్రత్యేక దృష్టి**

కేవలం విద్యుత్ సమస్యలే కాకుండా, స్థానికంగా ఉన్న ఇతర పౌర సమస్యలపై కూడా సర్పంచ్ పూనెం కృష్ణ దృష్టి సారించారు. 2, 3 వార్డు సభ్యులు బంబోతుల రాజీవ్, బొంత రమణలు సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చిన డ్రైనేజీ పూడికతీత, చేతి పంపుల మరమ్మత్తుల అంశాలపై ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ పనులను తక్షణమే పూర్తి చేయాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు.

**పాల్గొన్న ముఖ్య నాయకులు**

ఈ కార్యక్రమంలో భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, సీనియర్ నాయకులు చింతాడి రామకృష్ణ, భీమవరపు వెంకటరెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు భాను, విద్యుత్ శాఖ అధికారులు, పంచాయతీ సిబ్బంది మరియు స్థానిక వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజాపాట...

- **గ్రామాల్లో పలు విద్యుత్ సమస్యలపై ప్రజా ప్రతినిధులు, అధికారుల సమీక్ష**

**బోనకల్,జనవరి06,(డీడీ9 వార్త):**

మండలంలో బోనకల్,మోటమర్రి గ్రామాలలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో గ్రామాల్లో కావలసిన మధ్య స్తంభాలు,లూజు లైన్ మరమ్మత్తులు, ఇంద్రమ్మ ఇల్లు పై ఉన్న లైన్లో తొలగించుట,వీధిలైట్ల దీపాలకు కొత్త లైన్లు వంటివి ప్రజా ప్రతినిధులు అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో బోనకల్ సర్పంచ్ బానోత్ జ్యోతి ఉపసర్పంచ్ కొండ, గ్రామ కార్యదర్శి రాజేశ్వరి, విద్యుత్ అధికారులు ఏ ఈ టి.మనోహర్, లైన్ ఇన్స్పెక్టర్ ఏ. వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ లైన్మెన్ బి.రాజేష్, మోటమర్రి సర్పంచ్ మర్రి సురేష్, ఉప సర్పంచ్ బక్క కిరణ్, పంచాయతీ కార్యదర్శి రాకేష్, విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ హరి ప్రవీణ్,సీనియర్



లాయిన్స్పెక్టర్ బి.శేషగిరిరావు, లయన్స్పెక్టర్ పి.రవి, అసిస్టెంట్ లైన్మెన్ క్రాంతి కుమార్, అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## వరంగల్ ఎంపీ కడియం కావ్యను మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

**జనగామ,జనవరి 6,(డీడీ9 వార్త):**

వరంగల్ పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్యను హనుమకొండలోని ఆమె స్వగృహంలో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాయ మల్లేష్,ప్రఖ్యాత ఒగ్గుకళాకారుడు ఉస్తాద్ ఒగ్గురవి మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా వారు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని ఎంపీ కడియం కావ్య చేపడుతున్న కార్యక్రమాలు మరింత విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. అలాగే వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని తమ అభిలాషను వ్యక్తం చేశారు.

కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ప్రజాసేవలో ఆమె మరింత ముందుకు సాగాలని కోరుతూ, ఆమె నాయకత్వానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ భేటీ స్నేహపూర్వకంగా, ఆత్మీయ వాతావరణంలో సాగింది.

## బొల్లారం విద్యార్థులకు గ్రేస్ సర్వీస్ సొసైటీ చేయూత

**వాజేడు జనవరి 6 (డీడీ9 వార్త):**

ములుగు జిల్లా వాజేడు మండలం బొల్లారం పరిధిలోని ఎం పి పి ఎస్ పాఠశాల నందు 75 మంది విద్యార్థులకు గ్రేస్ సర్వీస్ సోసైటీ సంస్థ సబ్బులు, దుప్పట్లు, పెన్నులు, గిఫ్టులు, బొమ్మలు మంగళవారం సర్పంచ్ మడకం సుభద్ర చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు పేద విద్యార్థులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం చాలా శుభపరిణామం అని అన్నారు పేద విద్యార్థులని దృష్టిలో పెట్టుకొని గ్రేస్ సర్వీస్ సొసైటీ ఖమ్మం వారు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమని పేర్కొన్నారు,అనంతరం ఉప సర్పంచ్ కుంజ సుజాత విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు రాంబాబు , విజయలక్ష్మి వారి చేతుల మీదుగా విద్యార్థులకు సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ కే. శ్యామ్, వార్డు నెంబర్ సభ్యుడు కురుసం శంకర్, సూపర్వైజర్ రామ్ రెడ్డి, మురళీకృష్ణారెడ్డి, నవీన్, శైలు, గుమస్తాలు, గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ప్రాణం తీసే వేగం వద్దు.. భద్రతతో కూడిన ప్రయాణమే ముద్దు






- **రోడ్డు భద్రత - ప్రతి ఒక్కరి బాధ్యత**
- **మైనర్లకు వాహనాలిస్తే తల్లిదండ్రులపై కఠిన చర్యలు-**
- **భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్**
- **శ్రీ చైతన్య పాఠశాలలో రోడ్డు భద్రతా మాసోత్సవం**
- **స్కూల్ బస్సుల ఫిట్‌నెస్, పత్రాలను స్వయంగా తనిఖీ చేసిన ఏఎస్పీ, ఎంవీఐ**
- **నిబంధనలు అతిక్రమిస్తే వాహనాల సీజ్ తప్పదు**

**భద్రాచలం, జనవరి 6 (డిడి9 వార్త):**

"ప్రమాద రహిత సమాజమే మన లక్ష్యం.. రోడ్డు భద్రత అనేది కేవలం నినాదం కాదు, అది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత" అని భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం 2026 (సడక్ సురక్ష అభియాన్) లో భాగంగా స్థానిక శ్రీ చైతన్య పబ్లిక్ స్కూల్‌లో విద్యార్థులు, డ్రైవర్లు, ఉపాధ్యాయులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

**స్కూల్ బస్సుల క్షుణ్ణంగా తనిఖీ:**

భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య ఆధ్వర్యంలో పట్టణంలోని పలు ప్రైవేట్ పాఠశాలల బస్సులను ఏఎస్పీ స్వయంగా తనిఖీ చేశారు. బస్సుల ఫిట్‌నెస్, రిజిస్ట్రేషన్ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్‌లతో పాటు అత్యవసర ద్వారాలు (Exit Doors), ఫస్ట్ ఎయిడ్ కిట్లు, అగ్నిమాపక పరికరాల పనితీరును పరిశీలించారు. నంబర్ ప్లేట్లు సరిగా లేని వాహనాలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వెంటనే సరిచేసుకోకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**మైనర్ డ్రైవింగ్‌పై ఉక్కుపాదం:**

ఈ సందర్భంగా ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ.. తల్లిదండ్రులు తమ మైనర్ పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇచ్చి వారి ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టవద్దని హెచ్చరించారు. మైనర్లు వాహనాలు నడిపితే వాహనాలను సీజ్ చేయడమే కాకుండా, తల్లిదండ్రులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే, రోడ్లపై సైలెన్సర్లతో భారీ శబ్దాలు చేస్తూ ప్రజలకు ఆటంకం కలిగించే యువకులపై ప్రత్యేక నిఘా ఉంచామని, అటువంటి బైక్‌లను తక్షణమే సీజ్ చేస్తామని స్పష్టం చేశారు.

**అప్రమత్తతే రక్షణ - ఎంవీఐ వెంకట పుల్లయ్య**

ఎంవీఐ వెంకట పుల్లయ్య మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్ డ్రైవర్లు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. మితిమీరిన వేగం ప్రాణాంతకమని, డ్రైవర్లు బాధ్యతగా వాహనాలను నడపాలని కోరారు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు మాక్ డ్రిల్ నిర్వహించాలని పాఠశాల యాజమాన్యానికి సూచించారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం పట్టణ ఎస్ఐ రామకృష్ణ, రవాణా శాఖ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు మరియు బస్సు డ్రైవర్లు పాల్గొన్నారు.

# భద్రాచలంలో మద్యం మత్తులో యువకుడి వీరంగం

- **బజాజ్ ఎలక్ట్రానిక్స్ షోరూంపై దాడి**
- **సెక్యూరిటీ గార్డు, ఉద్యోగిపై విచక్షణారహితంగా దాడి**
- **షోరూం ఫర్నిచర్ ధ్వంసం.**
- **పోలీసులకు సైతం చుక్కలు చూపించిన వైనం**
- **యువకుడు గంజాయి మత్తులో ఉన్నాడా? స్థానికుల అనుమానం**

**భద్రాచలం, జనవరి 6 (డిడి9 వార్త)**

భద్రాచలం పట్టణంలోని యుబి రోడ్‌లో గల బజాజ్ ఎలక్ట్రానిక్స్ షోరూం వద్ద మంగళవారం రాత్రి ఒక యువకుడు మద్యం మత్తులో హల్చల్ సృష్టించాడు. విచక్షణ కోల్పోయి షోరూం సిబ్బందిపై దాడి చేయడమే కాకుండా, ఫర్నిచర్‌ను ధ్వంసం చేసి అక్కడ భీభత్సం సృష్టించాడు.

**అసలేం జరిగిందంటే..**

వివరాల్లోకి వెళ్తే.. ఒక యువకుడు అతిగా మద్యం సేవించి ఫైనాన్స్‌లో మొబైల్ ఫోన్ తీసుకోవడం కోసం బజాజ్ ఎలక్ట్రానిక్స్ షోరూంకు వెళ్లాడు. అక్కడ ఉన్న ఉద్యోగి యువకుడి వివరాలు, డేట్ ఆఫ్ బర్త్ ఆధారంగా ఫైనాన్స్ అర్హతను తనిఖీ చేయగా, సాంకేతిక కారణాల వల్ల అతనికి మొబైల్ రాదని తేల్చి చెప్పారు. దీంతో ఆగ్రహానికి గురైన ఆ యువకుడు బూతు పురాణం అందుకున్నాడు. షోరూం ముందే కూర్చుని నానా యాగి చేశాడు.

**అడ్డువచ్చిన వారిపై దాడి..**

యువకుడి ప్రవర్తనను గమనించిన సెక్యూరిటీ గార్డు అతడిని అక్కడి నుంచి పంపించే ప్రయత్నం చేయగా, మత్తులో ఉన్న యువకుడు ఒక్కసారిగా గార్డు ముఖంపై దాడి చేశాడు. గొడవను ఆపడానికి ప్రయత్నించిన మరో ఉద్యోగిపై కూడా విచక్షణారహితంగా దాడికి తెగబడ్డాడు. అంతటితో ఆగకుండా పక్కనే ఉన్న రాయి తీసుకుని షోరూంపైకి విసరడంతో ఫర్నిచర్ ధ్వంసమైంది. చుట్టుపక్కల వారు ఎంత వారించినా ఆ యువకుడు రోడ్డుపై వీరంగం సృష్టించాడు.

**రంగంలోకి పోలీసులు..**

షోరూం నిర్వాహకులు సమాచారం అందించడంతో పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకున్నారు. అయితే పోలీసులను చూసిన ఆ యువకుడు వారితో కూడా ఘర్షణకు దిగి చుక్కలు చూపించాడు. ఎట్టకేలకు పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. ఆ యువకుడి ప్రవర్తన చూస్తుంటే కేవలం మద్యం మత్తు మాత్రమే కాకుండా, గంజాయి సేవించి ఉండవచ్చని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి పూర్తి వివరాల కోసం దర్యాప్తు చేస్తున్నారు. రోడ్డు పై వస్తున్న వాహనాలపై సైతం ఆపి కార్ వైపర్ ను విరగొట్టి ప్రజలను భయభ్రాంతులకు గురిచేశాడు







# ఆర్థిక అక్షరాస్యత సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

**బోనకల్,జవనరి06,(డీడీ9 వార్త):**

సైబర్ నేరాలు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ బోనకల్ శాఖ ఆధ్వర్యంలో నాబార్డు వారి ప్రోత్సాహం తో కళాజాత కళాకారులు ఆర్థిక అక్షరాస్యత సైబర్ నేరాల పై అవగాహన కార్యక్రమం మండల పరిధిలోని పెద్దబీరవల్లి గ్రామంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ శ్రవణ్ కుమార్ , ఫీల్డ్ ఆఫీసర్ సురేష్ ,సిబ్బంది భిక్షం,గ్రామ సర్పంచ్ చింతలచెరువు కోటేశ్వరరావు, గ్రామ దీపిక యన మద్ది రాజకుమారి సి ఎస్ పి వెంకన్న గ్రామ ప్రజలు పాల్గొన్నారు. బ్యాంక్ లావాదేవీలు గురించి అవగాహన సైబర్ నేరాల పట్ల జాగ్రత్తలు గురించి వినూత్నంగా కళాకారులు ప్రజలకి అర్థమయ్యే రీతిలో ప్రదర్శన ద్వారా తెలియచేశారు.



# మినీ మేడారం(తోగ్గుడెం)మహా జాతర నిర్వహణ పై ఆలయ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించిన సర్పంచ్..

- **జాతర ఏర్పాట్లు,భక్తుల సౌకర్యాలపై సుదీర్ఘ మంతనాలు..**

**మణుగూరు. జనవరి 6 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా, మణుగూరు మండలం లోని తోగ్గుడెం గ్రామంలో నెలకొన్న శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లుల మహా జాతర ఈనెల 28 తేదీ నుండి ప్రారంభమవుతున్న సందర్భంగా జాతర నిర్వహణ,భక్తులకు అందించాల్సిన సౌకర్యాలపై మంగళవారం నాడు అమ్మవార్ల ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ సభ్యులు, మరియు గ్రామ పంచాయతీ ప్రతినిధుల సమక్షంలో సమావేశం ఏర్పాటు చేశారు. జాతరకు సమయం చాలా తక్కువగా ఉన్నందున వీలైనంత త్వరగా అభివృద్ధి పనులను పూర్తి చేసి,జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా,అధికారులు,స్వచ్ఛంద సంస్థలు, మరియు గ్రామ ప్రజల సహాయ సహకారాలతో జాతరను విజయవంతం చేయాలని వారు ఈ సమావేశంలో తీర్మానించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఊకె.వీరయ్య, ఆలయ కమిటీ సభ్యులు కొమరం. సైదులు,కొమరం.మహేష్, ఇమ్మడి. వీరస్వామి,తోగ్గుడెం గ్రామపంచాయతీ సర్పంచ్ మడకం.కృష్ణ, మాజీ సర్పంచ్ బొగ్గం. రజిత తదితరులు పాల్గొన్నారు.